RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 27 నవంబర్ 2025 గురువారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:149

# సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్

## ఏర్పాటు తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 26 : నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా హైదరాబాద్ జీఎంఆర్ ఎయిరోపార్క్ (ఎస్ఈజెడ్) లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు %-% హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఐసిసి వన్డే ర్యాంకింగ్స్.. మళ్లీ రోహిత్‌యే నెం.1 మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు సినిమా టిక్కెట్లు పవర్ బ్యాంకులు ఆన్‌లైన్ వార్తలు పుస్తకాలు జిల్లా వార్తలు ల్యాప్‌టాప్‌లు చారిత్రక నవలలు ఫీచర్స్ ఆర్టికల్స్ విద్య కోర్సులు ఎయిరోస్పేస్ రంగంలో ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతో పాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భా%ఎ%రత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. "తెలంగాణపై ఎంతో నమ్మకంతో గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు. ఈ సెంటర్ ఏర్పాటు ఎయిరోస్పెస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం. ఈ ఎంఆర్ఓ భారత వైమానిక దళం, నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుంది. సాఫ్రన్ దాదాపు 1300 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుంది. మరో 41 మంది మావోయిస్టులు సరెండర్.. పెట్టుబడులను ఆహ్వానించడం, పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అవలంభిస్తోంది. తెలంగాణ అమలు చేస్తోన్న ఎస్ఎంఇ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచింది. ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎయిరోస్పేస్ పార్కులు, ఎస్ఈజెడ్‌లు ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఎయిరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయి. గడిచిన 9 నెలల కాలంలో ఎగుమతులు 30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతులను అధిగమించడం గమనార్హం. ఎయిరోస్పేస్ రంగంలో తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందింది. రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. నైపుణ్యతను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. ప్రపంచ దేశాల్లోనే అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నాం. భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈఓ, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫేన్ క్యూయెల్, జీఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జీఎం రావుతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోంది:

# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ



న్యూ ఢిల్లీ నవంబర్ 26 రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ తెలిపారు. మన ప్రజాస్వామ్యం వ్యవస్థకు మూలం రాజ్యాంగం అని ప్రశంసించారు. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ మర్ము నేతృత్వంలో రాజ్యాంగ దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగించారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను రాజ్యాంగం ఇచ్చిందని, రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశానని, సామాజిక న్యాయం సాధనలో భాగమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అని ద్రౌపదీ ముర్మూ తెలియజేశారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జిఎస్‌టి తీసుకొచ్చామని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగామే మార్గదర్శి అని అన్నారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామని, ఇటీవలే బిర్సాముండా 150వ జయంతిని జరుపుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి

# ఎంపీ రఘురాం రెడ్డి సుడిగాలి పర్యటన

**కోటి రూపాయల అభివృద్ధికి అంకురార్పణ**
**వివాహ వేడుకలకు హాజరు**
**పలు కుటుంబాలకు సానుభూతి**
**డీసీసీ అధ్యక్షురాలికి అభినందన**









**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు అభివృద్ధి పనుల శంకుస్థాపనలతో పాటు, పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో రూ. కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారుమంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మధిర పట్టణంలో వేమి రెడ్డి శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహానికి, ఖమ్మం నగరంలోని పుట్టకోటలో ఇరకబోయిన ముక్కంటి కుమారుని వివాహానికి, అలాగే చర్చి కాంపౌండ్ శ్రీరామ్ హిల్స్ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలో పాపిట్ల శ్రీను కుమారుని, చెన్నబోయిన శ్రీను కుమార్తెల వివాహాలకు హాజరయ్యారు. కూసుమంచి మండలంలో కొత్తపల్లి మల్లయ్య, గోపె పెద్ద వెంకన్న కుమారుల, రాము కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మధిర మండలం దిడుగుపాడు గ్రామంలో ఇటీవల మరణించిన యన్నం కోటేశ్వరరావు తండ్రి కుటుంబాన్ని, వైరా పట్టణ కేంద్రంలో చనిపోయిన చింతనిప్పు సుధాకర్ కుటుంబాన్ని, అలాగే పోలా శ్రీను అమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్న కూసుమంచిలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించారు

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సర్కార్ మోసం.. రాహుల్ గాంధీని ప్రశ్నించిన కేటీఆర్




**హైదరాబాద్ నవంబర్ 26 ప్రజాబలం ప్రతినిధి** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా చూపించడంపై ఆయన మండిపడ్డారు. కులగణన పేరుతో భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేసి, చివరకు బీసీ వర్గాలకు అన్యాయం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో రూ.160 కోట్లను ఖర్చు చేసిందని కేటీఆర్ తెలిపారు. చివరకు పంచాయతీ ఎన్నికలు వచ్చేసరికి బీసీలకు కేవలం 17 శాతం రిజర్వేషన్లనే కేటాయించిందని పేర్కొన్నారు. గతంలో బీసీలకు ఉన్న 24 శాతం కోటాను కూడా ఇవ్వకుండా కోత పెట్టి బడుగులకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కులగణన పేరిట ప్రజా ధనాన్ని వృథా చేసి, చివరకు బీసీ రిజర్వేషన్లను తగ్గించడానికి కాంగ్రెస్ నాయకత్వం ఏ జ్ఞానంతో పనిచేసిందని ఆయన ప్రశ్నించారు. ఈ మోసంపై స్పందిస్తారా అని రాహుల్‌గాంధీని నిలదీశారు.

ప్రజాబలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లకు డిగ్రీ అర్హత
అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా
రిపోర్టర్లు ఇంటర్ అర్హత ఉండవలెను.
→ ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
CELL NO; 98483 84973
1-9-18/A,RAMNAGAR,
HYDERABAD. 500 020

ప్రజాబలం

27 నవంబర్ 2025 గురువారం

# పైరసీ దొంగ... రాబిన్ హూడ్డా

ఇప్పుడు ఎక్కడ చూసినా సరే ఐ బొమ్మ రవి పేరే వినిపిస్తుంది. మారుమూల పల్లెటూర్లలో కూడా రవి పేరు మార్మోగిపోతుంది. పోలీసుల వెర్షన్‌లో అతడో పైరసీ దొంగ. టాలీవుడ్ కోణంలో అతడో రాబిన్‌హుడ్.. సామాన్యుల మాటల్లో అతడో చిన్నపాటి దేవుడు. ఇలా ఐబొమ్మ రవి చుట్టూరా ఒక రక్తి కట్టించే వెబ్‌సిరీస్ పరుగులు పెడుతోంది. రవి..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారాడు. ఎవడైనా దొంగ దొరికితే, చట్టప్రకారం శిక్షించండి అన్నది అన్ని వర్గాల నుంచి వచ్చే మాట. కానీ ఐబొమ్మరవిని దొంగ అంటూనే దేవుడుగా కీర్తిస్తోంది ప్రేక్షకుల లోకం. అసలు దొంగలు టాలీవుడ్‌లోనే ఉన్నారంటూ రివర్స్ అటాక్‌కు దిగుతున్నారు మరికొందరు. ఎవరి వాదన ఎలా ఉన్నా..ఇప్పుడు ఐబొమ్మరవి రాబిన్‌హుడ్‌తో పోల్చుతున్నారు.పోలీసులు, సినీ ఇండస్ట్రీ చీటర్, హ్యాకర్ అంటున్నా సరే సామాన్య జనాలు మాత్రం మా హీరో అంటున్నారు. ఇంతకీ ఐ బొమ్మ రవి ఇంత భారీ మద్దతు ఎలా కూడగట్టాడు అనేదే ఇక్కడ అందరికీ వస్తున్న ప్రశ్న. దానికి కారణం కూడా సినిమా ఇండస్ట్రీ అనే చెప్పాలి. అవును సినిమా వాళ్లు చేస్తున్న పనుల వల్లే ఐ బొమ్మ రవి సామాన్యుల హీరో అయ్యాడు. సింగిల్ థియేటర్ల ప్లేస్ లో మల్టీప్లెక్స్ లు వచ్చి పడ్డాయి. టికెట్ కౌంటర్ క్లోజ్ అయి బుక్ మై షో లాంటివి వచ్చేసాయి. ప్రతి సినిమాకు విపరీతంగా టికెట్ రేట్లు పెంచేసి అమ్ముకుంటున్నారు. పైగా ప్రభుత్వాలు స్పెషల్ జీవోలు ఇచ్చి మరి బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు లాంటివి చేయడం వల్ల సామాన్యులు సినిమా థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసే పరిస్థితి లేకుండా పోయింది. వీటికి తోడు ఒక ఫ్యామిలీ సినిమా థియేటర్ కు వెళితే పాప్ కార్న్, సమోసాలు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్ లాంటివి బయట దొరికే రేట్ల కంటే 20 రేట్లు ఎక్కువగా పెంచేసి అమ్మడంతో సామాన్యుల జేబుకు చిల్లు పడుతుంది.పైరసీ తప్పయితే సినిమా టికెట్ల రేట్లు పెంచడమూ తప్పే.. ఒక ఇంట్లో నలుగురం సినిమాకు పోతే మూడు వేలు ఖతం అవుతున్నాయి.. ఐ బొమ్మలో ఫ్రీగా ఇంటిల్లిపాదీ సినిమా చూస్తున్నం.. అంటున్నారు నెటిజెన్లు.. ఇంతకు సినిమా నిర్మాతలను వందల కోట్లు పెట్టి ఎవరు సినిమాలు తీయుమన్నారంటూ ప్రశ్నిస్తున్నారు..? మొన్నటి ప్రెస్ మీట్ లో ఐ బొమ్మ రవిని ఎన్ కౌంటర్ చేయాలన్న నిర్మాత సీ కల్యాణ్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చేసిన తప్పుల చిట్టాను ఎత్తి చూపుతున్నారు. పైరసీ చేసే వాళ్లు సంఘ సేవల చేయట్లేదన్న ఎస్ఎస్ రాజమౌళికీ నెటిజెన్లు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మీరేమైనా సంఘ సేవ చేస్తున్నారా..? వినోదం పేరుతో బిజినెస్ చేస్తున్నారు కదా..? మిమ్మల్ని విదేశాలకు వెళ్లి ఎవరు షూటింగులు చేయుమన్నారని ప్రశ్నిస్తున్నారు.. వందల కోట్లు పెట్టి ఎవరు సినిమా తీయుమన్నారంటూ సీరియస్ అవుతున్నారు. సినిమాను పైరసీ చేయడం తప్పయితే టికెట్ల రేట్లు పెంచుకోవడం కూడా తప్పే అని ముక్త కంఠంతో వాదిస్తున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో సినిమాలను విపరీతంగా ఇష్టపడే జనాలు ఎక్కువ. సినిమాలు చూడాలనే ఆశ ఉన్నా సరే కుటుంబాన్ని తీసుకొని వెళ్లి చూడగలిగే పరిస్థితులు లేకపోవడంతో సామాన్యులు అందరూ కూడా ఐ బొమ్మను ఎంచుకున్నారు. వేలు పెడితే గాని సినిమా చూడలేని వాళ్లకు ఉచితంగా ఐ బొమ్మలో సినిమాలు చూసే అవకాశం రావడం వల్ల థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసేవాళ్ళు చాలా తగ్గిపోయారు. క్రమక్రమంగా ఇది పెరిగి థియేటర్లకు వెళ్లే వాళ్ళ సంఖ్య భారీగా తగ్గిపోయి ఐ బొమ్మకు విపరీతంగా క్రేజ్ పెరిగింది. బొమ్మరవికి సోషల్ మీడియాలో రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో 'ఐబొమ్మ' ట్రెండింగ్‌లో ఉంది. పేదలు, మధ్య తరగతి వాళ్ల కోసమే పైరసీ చేశాడంటూ పోస్టులు పెడుతున్నారు. థియేటర్ రేట్లు భారీగా పెంచడం వల్లే ఐబొమ్మకు అలవాటు పడ్డామంటూ ట్వీట్లు కూడా వస్తున్నాయి. సామాన్యులకు అందనంత రేట్లు పెంచి సినిమా థియేటర్లకు రానివ్వని పరిస్థితి తీసుకొచ్చింది టాలీవుడ్‌లోని కొందరు పెద్దలే అంటూ ఐబొమ్మరవిని దేవుడిని చేసి చూస్తోంది ప్రేక్షకలోకం. అతడు తమ దృష్టిలో హీరో అని, అసలు విలన్ టాలీవుడే అని పాయింట్‌తో ఐబొమ్మ రవికి అండగా నిలుస్తున్నారు కొందరు ప్రేక్షకులు. తాజాగా ఖమ్మంలో ఓ ఆటో డ్రైవర్ తన వాహనంపై ఏకంగా ఇమ్మది రవి ఫోటో వేయించాడు. తెలంగాణ రియల్ హీరో ఐబొమ్మ రవి అంటూ అక్కడ రాసుకొచ్చాడు. ప్రజంట్ ఆ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈరేంజ్‌లో ఐబొమ్మరవికి సపోర్ట్ వస్తుందని పోలీసులు, ఇటు టాలీవుడ్ పెద్దలు కూడా ఊహించలేదు. రవిని హీరోగా చూడటాన్ని ఇండస్ట్రీ ఖండిస్తోంది. ఐబొమ్మ రవిని సోషల్ మీడియా దేవుడిగా చూడటం మానుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది. అయితే ఐ-బొమ్మ రవి అరెస్ట్‌పై సీనియర్ అడ్వొకేట్, నటుడు సివిఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐ బొమ్మ రవిని అంతా రాబిన్‌హుడ్‌లా చూస్తున్నారని, ప్రజలు ఇబ్బందులు పడితే.. సినిమాల్లో మాదిరిగా ఒకడు పుట్టుకొస్తాడని రవి నిరూపించాడన్నారు.ఐబొమ్మ రవికి నెటిజెన్ల నుంచి పెద్ద సపోర్ట్ లభిస్తోంది. ఏకాణ తీసుకోకుండా కొత్త సినిమాలు చూపిస్తున్నాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. మధ్య తరగతి దేవుడనీ పోస్టులు పెడుతున్నారు. ఠాగూర్ సినిమాలో చిరంజీవి మాదిరిగా తారీఫ్ చేస్తున్నారు. అరెస్టు చేసిన పోలీసుపై ఏకంగా మీమ్స్ చేస్తున్నారు. దీనిపై సీపీ సజ్జనార్ మండిపడ్డారు. ఐ బొమ్మ రవిని అరెస్టు చేస్తే ప్రజలు తమపై మీమ్స్ చేస్తున్నారని, వారిపైనా కేసులు పెడతామంటూ హెచ్చరించారు. దీనిపైనా నెటిజెన్లు గట్టిగానే స్పందించారు. బంగారం దుకాణంలో చోరీ జరిగితే షాపు యజమానులను పక్కన కూర్చోబెట్టుకొని ప్రెస్ మీట్ పెడతారా..? సీపీగారూ..? అంటూ ప్రశ్నిస్తున్నారు. నిర్మాతలు, సినిమా హీరోలు, దర్శకులతో కలిసి సీపీ సజ్జనార్ ప్రెస్ మీట్ పెట్టడాన్ని తప్పు పడుతున్నారు. ఐ బొమ్మ రవి రియల్ హీరో అని రియల్ రాబిన్ హుడ్ అని పేర్కొంటున్నారు. ఆయన వెర్షన్‌లో అయితే సైబర్ క్రైమ్‌ను అడ్డుకునేందుకు ఐబొమ్మ రవిని డిపార్ట్‌మెంట్‌లోకే తీసుకోవాలని అప్పీల్ చేస్తున్న పరిస్థితి. ఈరేంజ్‌లో ఐబొమ్మరవికి క్రేజ్ పెరిగింది.థియేటర్లలో లక్ష మంది చూస్తే ఐ బొమ్మలో 50 లక్షల మంది చూసే వాళ్ళు ఉన్నారు. ఇప్పుడు ఐ బొమ్మ రవిని అరెస్టు చేయటంతో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం లేకుండా పోయింది. అందుకే సామాన్య జనాలు అందరూ కూడా ఇప్పుడు ఐ బొమ్మ రవికి ఇంతగా సపోర్ట్ చేస్తున్నారు బయటకు రావాలని కోరుకుంటున్నారు. మరి ఐ బొమ్మ రవి బయటకు వస్తాడా లేదా అనేది చూడాలి.

# శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వల్లాల నవీన్ యాదవ్





**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )నవంబర్ 26** ఈరోజు శాసనసభలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులుగా నవీన్ యాదవ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు..ప్రజల ఆశల నమ్మకాలను నిలబెట్టుకునే బాధ్యతతో ఆయన అధికారికంగా శాసనసభ సభ్యునిగా తన పదవిని చేపట్టారు..ప్రజా సేవను అత్యున్నత లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతానని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తానని వల్లాల నవీన్ యాదవ్ స్పష్టం చేశారు..ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని నియోజకవర్గ ప్రజలకు మరింత సమీపంగా సేవ చేస్తానని ఆయన వెల్లడించారు.. అభివృద్ధి పథకాల అమలు, యువతకు అవకాశాల విస్తరణ, మౌలిక వసతులను బలపర్చడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు..ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మంత్రిదుదిల్ల శ్రీధర్ బాబు అజారుద్దీన్ ..మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫైన్ ఖురేషి .. పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..కుటుంబ సభ్యులు..అనుచరులు.. అభిమానులు.. ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను అభినందించారు.

# గాంధీ భవన్‌లో నవీన్ యాదవ్ కు ఘన స్వాగతం





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి, నేడు శాసనసభలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యునిగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ చరిత్ర లో ప్రతిష్ఠాత్మకమైన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కు చేరుకున్నారు..

గాంధీ భవన్ ప్రాంగణానికి వచ్చిన ఆయనను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు..

గాంధీభవన్లో గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి గాంధీ కి నివాళులర్పించారు..

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.. అభివృద్ధి..పారదర్శక ప్రజా పరిపాలన ను ప్రజలకు అందించేందుకు అందించేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.. అలాగే, పార్టీ సంస్థ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.."కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సేవతో నిలబెట్టుకుంటాను అని అన్నారు

# భూములు ప్రజల సొత్తని.. అబ్బ సొత్తు అన్నట్టు దానం చేస్తే ఊరుకోం

## సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు



**హైదరాబాద్ నవంబర్ 26 (ప్రజాబలం ప్రతినిధి )**భూములు ప్రజల సొత్తని.. అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టు' దానం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో మాల్స్, అపార్ట్‌మెంట్లు కట్టుకోవడానికి వీలుగా వేల కోట్ల రూపాయలు ఆయన అనుయాయులు సంపాదించుకునేందుకు వీలుగా హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీని తీసుకువచ్చారని కేటీఆర్ విమర్శించారు. వరంగల్‌లో కాకతీయ మెగా కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ని సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ ప్రజలు కూడా ఈ దుర్మార్గాన్ని ఆలోచించాలని రారు. వరంగల్‌లోనూ రిజిస్ట్రేషన్ ధర తగ్గించి ప్రజల భూములను ప్రభుత్వం అమ్ముతుంది అంటే అనుమతిస్తారా? అంటూ ప్రశ్నించారు.ప్రజల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వారిని ఒప్పించి ప్రజల నుంచి సేకరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కూడా.. హైదరాబాద్‌లో వల్లెనే రైతులకు నుంచి సేకరించిన భూములను రిజిస్ట్రేషన్ ధరల్లో 30శాతంకే అపార్ట్‌మెంట్లు, మాల్స్ కట్టుకోవడానికి అనుమతిస్తే వరంగల్ ప్రజలు ఒప్పుకుంటారా? ఇది సరికాదు కదా! అన్నారు. హైదరాబాద్ భూములు ప్రజల సొత్తని.. హైదరాబాద్ భూములు తెలంగాణ ప్రజల సొత్తన్నారు. ప్రజావసరాలకే వినియోగించాలని.. హైదరాబాద్ పారిశ్రామిక వాడల కోసం తెలంగాణ ప్రజల నుంచి తీసుకున్న భూములను ప్రజా ఉపయోగం కోసమే, ప్రజల అవసరాల కోసమే వాడాలన్నారు. ప్రైవేట్ వ్యక్తుల అపార్ట్‌మెంట్లు, విల్లాల కోసం ఈ భూములను ఎందుకు ఇస్తున్నారో ప్రభుత్వం కారణం చెప్పడం లేదన్నారు. కాలుష్య కారక పరిశ్రమల తరలింపుపై కేసీఆర్ విజన్ తో ముందుకు పోయారని.. హైదరాబాద్ లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ముఖ్యంగా ఫార్మా ఇండస్ట్రీని తరలించడానికి కేసీఆర్ ఫార్మా సిటీని ఏర్పాటు చేశారన్నారు.కొత్త టెక్నాలజీతో, కొత్త ప్రాంతంలో కాలుష్యం రాకుండా, ఉన్న కాలుష్యాన్ని అరికడుతూ, వాటిని తరలించి, ఇక్కడ ఉండే ల్యాండ్‌ను అవసరమైతే 50శాతం తిరిగి గవర్నమెంట్ తీసుకోవాలనేది గత ప్రభుత్వం ఆలోచన అంటూ గుర్తుచేశారు. ఈ ప్రభుత్వ ఆలోచన ఏంది? ఫ్యూచర్ సిటీని రియల్ ఎస్టేట్ పేరిట అమ్ముకోవాలా? ఇక్కడ ఉన్న 9,300 ఎకరాలు కూడా అమ్ముకోవాలా? రెండు చోట్లా లక్షల కోట్లు సంపాదించి రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎం-పేటీఎంగా మారుస్తూ.. 5 లక్షల కోట్ల కుంభకోణం ద్వారా వచ్చే 20-25 ఏళ్లకు వారిముని మనుమలకు కూడా ఆస్తిని ఆర్జించి పెట్టాలనేది రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల నుంచి తీసుకున్న భూములను 'నీ అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టు' నువ్వు దానం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని.. ఈ మోసాన్ని అడ్డుకోవడానికి ఒక కార్యాచరణ రూపొందిస్తాం, తప్పకుండా పోరాటం చేస్తామన్నారు. వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే కచ్చితంగా ఒక పెద్ద పోరాటానికి శ్రీకారం చుడుతామన్నారు.

# 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది నక్సలైట్లులొంగుబాటు

బీజాపూర్ నవంబర్ 26 (ఎక్సం ప్రెస్ న్యూస్ )బీ: కేంద్ర బలగాలు చేపడుతున్న ఆపరేషన్ నేపథ్యంలో భారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఇప్పటికే పలువురు టాప్ కమాండోలతోపాటు పెద్ద ఎత్తున మావోలు పోలీసుల ముందు లొంగిపోయారు. తాజాగా మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది నక్సలైట్లు ఆయుధాలతో సహా సీనియర్ పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సలైట్ల తలలపై రూ.1.19 కోట్ల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన 41 మంది నక్సలైట్లలో 39 మంది దక్షిణ సబ్-జోనల్ బ్యూరో ఆఫ్ మావోయిస్టులకు చెందినవారుగా పోలీసులు వెల్లడించారు. వారందరూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ, నిషేధిత సంస్థ ధమ్తారి-గరియాబంద్-నువాపాడ విభాగాలతో సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు. కాగా, ఇటీవల పోలీసుల ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్ర కమాండర్ హిడ్మా చనిపోయిన సంగతి తెలిసిందే.

# 76 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది, రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని రచించి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, జోగిపేటలో రాజ్యాంగ దినోత్సవాన్ని, జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఓయూ జెఏసి (పీహెచ్డీ స్కాలర్ ) మందాల భాస్కర్ విచ్చేసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం గొప్పతనాన్ని కీర్తించాడు, ఓటు అనే ఆయుధాన్ని పేదవాడికి, ధనవంతుడికి సమానమే అని కొనియాడుతూ, విద్య వైద్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం, మరియు కార్మికులకు, పని గంటలను కూడా రాజ్యాంగంలో పొందుపరిచారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మందాల భాస్కర్, మరియు జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం ఇ ఫ్ల విద్యార్థి భాను తేజ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బహుజన ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకులు దీన బాంధవ్, మొగులయ్య, మాజీ ఎంపిటిసి రాజు, పట్టణ అధ్యక్షులు పెండ గోపాల్, పద్మారావు,పోచయ్య, వేణుగోపాల్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు...

# నిజామాబాద్ గ్రామంలో నకిలీ స్వామీజీ వేషంలో భారీ మోసం.

### నలుగురు అరెస్ట్, మూడు లక్షల నగదు స్వాధీనం.
### నిధి పేరుతో బెదిరించి 4.08 లక్షలు కాజేసిన కేటుగాళ్లు.




**వేములవాడ, (ప్రజాబలం),** స్వామీజీ వేషధారంలో అమాయక ప్రజలను నమ్మించి, ఇంట్లో నిధులు ఉన్నాయని, వాటిని బయటకు తీస్తామని చెప్పి బెదిరించి భారీగా డబ్బులు కాజేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను కోనరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రెండు నెలల క్రితం సెప్టెంబర్ రెండో వారంలో సిరిసిల్ల మండలం పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ అనే వ్యక్తి స్వామీజీ వేషంలో కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గ వేణు ఇంటికి వచ్చాడు. అతనికి పిల్లలు లేరని తెలుసుకున్న నరేష్, ఇంట్లో ఎవరో మంత్రాలు చేశారని, అందుకే పిల్లలు కలగడం లేదని నమ్మించాడు. తాయెత్తులు కడతానని చెప్పి తొలివిడతగా 3000 రూపాయలు తీసుకున్నాడు. వేణు కుటుంబం డబ్బు ఇవ్వడంతో ఇంకా ఎక్కువ డబ్బులు లాగాలని పథకం వేసిన నరేష్, వేణు ఇంట్లో బంగారు నీది దాగి ఉందని, దానిని బయటకు తీసే శక్తి తన వద్ద ఉందని నమ్మించాడు. తన మిత్రుడైన బాబాను పిలిపించి పూజలు చేస్తానని చెప్పి వేణు నుంచి ముందుగా 50,000/బితీసుకున్నాడు. ఆ తర్వాత నరేష్ తో పాటు పెద్దూరుకు చెందిన కడవంచ ప్రసాద్, సిరిసిల్ల చంద్రంపేటకు చెందిన సదుల దేవేందర్ తో కలిసి రాత్రిపూట వేణు ఇంటికి వచ్చారు. ఇంట్లో పూజలు చేసినట్లు నటించి, నిధి కోసం గుంత తవ్వినట్లుగా చేసి, అందులో ఒక చిన్న విగ్రహం లాంటిది పెట్టి, అది కొద్దిగా కనిపించేలా చేసి వెంటనే మూసివేశారు. ఆపై మీ ఇంట్లో నిధికి నాగబంధం ఉన్నది. మనం ఇలానే తవ్వితే మన ప్రాణాలు పోతాయి అని బెదిరించారు. నాగబంధం తొలగించాలంటే అగోరిని పిలిపించి క్షుద్ర పూజ చేయాలని, ఇందుకోసం మరో 3,40,000/బిఖర్చు అవుతుందని, లేదంటే నాగబంధం విడుదలై ఇంట్లో వారందరికీ అరిష్టం జరిగి ప్రాణనష్టం జరుగుతుందని వేణు కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేశారు. భయపడిన వేణు ఆ మొత్తాన్ని వారికి చెల్లించడానికి అంగీకరించాడు. నాలుగు రోజులకు డబ్బు ఇచ్చిన తర్వాత, ముగ్గురు నిందితులు చంద్రంపేటకు చెందిన సదుల రాజేశం అనే మరో వ్యక్తిని అఘోరీ వేషంలో తీసుకొని వచ్చారు. పూజ చేసినట్లు నటించి, గుంత తవ్వుతుండగా, వారు వెంట తెచ్చుకున్న కోరలు తీసిన పామును ఆ గుంతలో వేశారు. ఆ పాము సదుల దేవేందర్ ను కరిచినట్లుగా నమ్మించి, దేవేందర్ రక్తం కక్కుతున్నట్లుగా నటించాడు. అతన్ని అర్జెంటుగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ప్రాణం పోతే మీ ఇంటికే ప్రమాదం. మీపైనే పోలీస్ కేసు అవుతుంది. అంటూ బెదిరించారు. భయపడిన వేణు వెంటనే హాస్పిటల్కు తీసుకు వెళ్ళమని కోరగా తమ దగ్గర డబ్బులు లేవని చెప్పి, అదనంగా మరో 15,000/బిరూపాయలు ఇవ్వాలని బెదిరించి వసూలు చేశారు. మొత్తం రూపాయలు 4,08,000/బికాజేసీ దేవేందర్ ను హాస్పిటల్కు తీసుకెళ్లినట్లుగా నటించి అక్కడ నుంచి హుడాయించారు. ఆ తర్వాత నరేష్ ఎంత ప్రయత్నించిన దొరకకపోవడంతో, మోసపోయానని గ్రహించిన బాధితుడు దుగ్గ వేణు తేదీ:25/11/2025 రోజున కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ గ్రామ శివారులోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నిందితులు మేకల నరేష్, కడ వంచ ప్రసాద్, సదుల దేవేందర్ మళ్లీ గ్రామంలో సంచరించడానికి రాగా, ముందస్తు సమాచారం మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బంది మరియు సిసిఎస్ టీం వారితో కలిసి ముగ్గురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి 3 లక్షల రూపాయల స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి స్టేషను సిబ్బంది మరియు సిసిఎస్ టీమ్ వారిని సిఐ వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరైనా వ్యక్తులు స్వామీజీ వేషంలో వచ్చి మీ ఇంట్లో నిధి ఉన్నదని గాని, లేదా ఇతర బలహీనతలను ఆసరాగా చేసుకుని నమ్మించడానికి ప్రయత్నం చేసినట్లయితే, ప్రజలు ఎవరు వాటిని విశ్వసించరాదు అని కోరారు. అలాంటి వారు ఎవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు.



ప్రజాభవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య – సాక్షి ల నిశ్చితార్థ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై ఆ జంటను ఆశీర్వదించిన రేవంత్ రెడ్డి

# స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 26(ప్రజాబలం) వికారాబాద్:** మర్పల్లి/కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ రావులపల్లి గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డిమర్పల్లి: పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రావులపల్లి గ్రామ బి ఆర్,యస్ అధ్యక్షుడు కుడుగుంట ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, బ్లాక్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,మండల నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈనెల 14వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాలనలో నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని స్థానిక సంస్థల్లో గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ యాదవ్, దివాకర్, సురేష్, పాండు నాయక్, అబ్రహం ధరమ్ సింగ్, గొల్ల రవి, రమేష్, రామకృష్ణారెడ్డి, బాల్రాజ్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 26:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో భారతరాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. .భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ (%Constitution Day Pledge)
%భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక
సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ:
సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిబీ



ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని ,
స్థితిగతుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికిబీ,
అందరిలో
వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికిబీ
మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ పరిషత్ లో తీర్మానం చేసుకొని శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము.
అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు .

# మా బీసీలకు సీట్లొద్దా సీతక్కా.. మంత్రిని నిలదీసిన బీసీ యువకుడు



ములుగు, నవంబర్ 26 మా మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉన్నయి. 2,000 మంది బీసీలు , 2,400 మంది ఎస్టీలు, 2,400 మంది ఎస్సీలు ఉన్నారు. ఒక్క పంచాయతీ స్థానమూ బీసీలకు రాలేదు. ఇదేం చోద్యం' అంటూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను ఓ యువ కుడు ప్రశ్నించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మం త్రికి ఇలా చుక్కెదురైంది. గ్రామానికి చెందిన యువకుడు భీమని నరేశ్ సర్పంచ్ రిజర్వేషన్ల విషయంపై మంత్రి సీతక్కను నిలదీశారు. మండలంలో కాంగ్రెస్ నాయకులను తమ భుజాలపై ఎత్తుకొని అనుక్షణం మోశామని నరేశ్ మంత్రితో చెప్పారు.స్పందించిన మంత్రి రాజ్యాంగం ప్రకారం తొలుత ఎస్సీ, ఎస్టీల కు, ఆ తర్వాత బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్తుండగా, 'సరే అక్కా.. మా బీసీలకు ఒక్కటైనా రావొ ద్దా.. పార్టీ తరఫున 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఒప్పుకున్నారు. మా మండలంలో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వరా' అని మంత్రిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఓ కాంగ్రెస్ నాయకుడు కల్పించుకొని జనరల్ స్థానాలు వచ్చాయని అన్నాడు. దీంతో నరేశ్ మళ్లీ కల్పించుకొని 2,450 మంది ఎస్టీలకు ఏడు స్థానాలు వచ్చాయని చెప్తుండగా, సీతక్క మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా కింద కుదించబడ్డాయని వివరణ ఇవ్వబోయారు. ఈ సమయంలో నరే శ్ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడబోతుండగా, ఇతర కాంగ్రెస్ నాయకులు అడ్డుతగిలారు. దీంతో బీసీ రిజర్వేషన్ల సెగ తగలడంతో లాభం లేదనుకున్న మంత్రి సీతక్క అక్కడి నుంచి వెళ్లిపోయారు. బుట్టాయిగూడెంలో జరిగిన ఈ ఘటనపై గ్రామస్థులు తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

## గ్రేటర్ అమరావతికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

విజయవాడ, నవంబర్ 25, అమరావతివిషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్నది ప్రధాన డిమాండ్. అయితే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలో పార్లమెంట్ ముంగిటకు అమరావతి బిల్లు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సైతం కోరినట్లు సమాచారం. తాజాగా సిఆర్డీఏ అధికారులకు అమరావతి రైతులు కోరింది ఇదే. ఒకసారి చట్టబద్ధత కల్పిస్తే అమరావతి రాజధానిని కదిలించలేరన్నది రైతుల వాదన. దానిని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వచ్చే నెలలో అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ముంగిటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. ప్రస్తుతం అమరావతిలో 29 పంచాయితీలే ఉన్నాయి. అయితే ఇటు విజయవాడ, అటు గుంటూరును కలుపుకొని అమరావతిని ఏకైక నగరంగా గుర్తిస్తే.. గ్రేటర్ హైదరాబాద్ గా మారుతుంది అన్నది చంద్రబాబు ఆలోచన. మొన్న ఈ మధ్యన అదే ప్రకటన చేశారు చంద్రబాబు. 29 పంచాయతీలను అమరావతిగా గుర్తించడం అనేది భావ్యం కాదని.. అమరావతి అనేది ఒక సువిశాల నగరంగా ప్రపంచానికి పరిచయం చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే ఇప్పుడు చట్టబద్ధత కల్పించే విషయంలో ఎలా ముందడుగు వేయాలి అన్నది బాబు ముందున్న అంశం. అయితే వచ్చే ఏడాది వరకు నగరపాలక సంస్థలతో పాటు మున్సిపాలిటీలకు పదవీకాలం గడువు ఉంది. అయితే అంతకంటే ముందే ఈ నగరాలను, పట్టణాలను, పంచాయితీలను అమరావతి కిందకు తెచ్చేందుకు చంద్రబాబు సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ తరహాలో.. గ్రేటర్ అమరావతిని తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది. ఎందుకంటే అటు విజయవాడ, ఇటు గుంటూరు మధ్య అమరావతిని అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అమరావతికి ఆ రెండు నగరాలు తోడైతే ప్రపంచంలోనే ఏకైక నగరంగా నిలపవచ్చు అన్నది కూడా ఆయన ఆలోచన. అందుకే ఈ మూడు నగరాలను కలిపి ఏకైక నగరంగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఎంతో బాగుంటుందని అధికారులు సైతం కీలక సూచనలు చేశారట. అయితే ఇప్పటికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కోరిందట. మొత్తానికి అయితే అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు అవసరమైన అడుగులు పడుతుండడం నిజంగా శుభ పరిణామం.

## కుప్పం, హిందూపురంలు రెండింటి అడ్డా

తిరుపతి, నవంబర్ 26, తెలుగుదేశం పార్టీ ఏర్పాటయి దాదాపు నలభై రెండేళ్లయింది. అయితే ఈ రెండేళ్లలో అస్సలు ఓటమి ఎరుగని నియోజకవర్గాలు ఆంధ్రప్రదేశ్ లో రెండే రెండు ఉన్నాయి. ఒకటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ఒకటి కాగా, మరొకటి నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం మరొకటి. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటమి అనేది తెలుగుదేశం పార్టీకి లేదు. ఇతర పార్టీలకు ఇక్కడి ప్రజలు గెలుపు అవకాశం ఇవ్వలేదు. అభ్యర్థులు ఎందరిని మార్చినా.. పార్టీలు అనేకం పుట్టుకొచ్చినా ఈ రెండు నియోజకవర్గాల్లో మాత్రం పసుపు జెండా నాలుగు దశాబ్దాల నుంచి ఎగురుతూనే ఉంది. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానప్పుడు కూడా ఇక్కడ టీడీపీ జెండా మాత్రం గెలుస్తూనే ఉంది. దీంతో పాటు ఇచ్ఛాపురం, ఉండి నియోజకవర్గాలకు కూడా అదే ట్రాక్ రికార్డు ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకూ పది సార్లు ఎన్నికలు జరిగితే ఇప్పటి వరకూ 9 సార్లు ఉండి, ఇచ్ఛాపురంలో టీడీపీ అభ్యర్థులను అక్కడి ప్రజలు గెలిపించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 1983, 1985 ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి ఎన్న్.రంగస్వామి నాయుడు గెలిచారు. ఇక 1989లో చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోకి అడుగు పెట్టారు. 989, 1994, 1999, 2004, 2009, 2014, 2019, 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గెలిచారు. మెజారిటీ కూడా పెద్దగా మార్పులేకుండా గెలిచారు. కర్ణాటక, తమిళనాడుకు సమీపంలో ఉన్న ఈ నియోజకవర్గం చంద్రబాబుకు అడ్డాగా మారింది. ఇక ఇక్కడ ఎవరు పోటీ చేసినా ఓడి పోవడం ఖాయంగానే భావించి బరిలోకి దిగాల్సి వస్తుంది. అందులోనూ చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడంతో ఇక కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు, టీడీపీకి కేరాఫ్ గా మారింది. హిందూపురం నియోజకవర్గం కూడా అంతే. ఈ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉంది. టీడీపీ ఏర్పాటయిన పదకొండు ఎన్నికల్లో టీడీపీయే గెలిచింది. 1983లో రంగనాయకులు, 1985, 1994లోనందమూరి తారక రామారావు, 1996లో నందమూరి హరికృష్ణ, 1999లో వెంకటరాముడు, 2004లో పి. రంగనాయకులు, 2009లో అబ్దుల్ ఘని, 2014, 2019, 2024లో నందమూరి బాలకృష్ణ వరసగా హ్యాట్రిక్ విజయాలను సాధించి నందమూరి సొంత నియోజకవర్గంగా మార్చుకున్నారు. వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా ఇక్కడ గెలుపు మాత్రం చిక్కడం లేదు.

## విజయసాయిరెడ్డి పార్టీ అడుగులు



నెల్లూరు, నవంబర్ 26, రాజకీయ పార్టీ పెట్టడం సులువే. కానీ దానిని నడపటమే కష్టం. రాజీనామా చేసినంత సులువు కాదు.. పార్టీని నడపటం. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వాక్యూమ్ లేదు. అలాంటి చోట మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ పెట్టి ఏం చేయాలని భావిస్తున్నారన్నది అర్థం కాకుండా ఉంది. గతంలోనూ విజయసాయిరెడ్డి మీడియా ఛానల్ ను పెడతానని ప్రకటించారు. తాజాగా రాజకీయ పార్టీని పెడతానని చెప్పారు. అయితే రాజకీయ పార్టీ నడపాలంటే కేవలం పేరు రిజిస్ట్రేషన్ చేస్తేనే సరిపోదు. దానికి కావాల్సిన అంగ, అర్థ బలాలుండాలి. కొత్త పార్టీ పెట్టి గతంలో అనేక మంది చేతులు కాల్చుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. ఏపీలో మరొక కొత్త పార్టీ అవసరమా? అన్న చర్చ కూడా విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత నడుస్తుంది. వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా వదులుకున్నారు. ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. విజయసాయిరెడ్డి మాత్రం ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. అవసరం వస్తే పార్టీ ఏర్పాటు చేయడానికీ వెనకాడనని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పరాజయం తర్వాత పార్టీకి రాజీనామా చేయడానికి కారణాలు ఈ సందర్భంగా వెల్లడించారు. పలు వర్గాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా దానికి లొంగలేదని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న కొంత మంది తప్పుదారి పట్టించడంతో పరిస్థితి మారిపోయిందని వ్యాఖ్యానించారు. కట్టుబాటు లేని వారి మాటలు నమ్మొద్దని జగన్‌కు సూచించినట్లు చెప్పారు. విజయసాయిరెడ్డి తాను రాజీనామా చేసిన తర్వాత రైతుగా మారాలనుకున్నానని, తాను వృత్తిరీత్యా చార్టెడ్ అకౌంటెంట్‌నని గుర్తుచేశారు. ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, తాను వెళ్లే ఉద్దేశ్యమూ లేదని తెలిపారు. అయితే పరిస్థితులు బలవంతం చేస్తే పార్టీ ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధమేనని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రెండు దశాబ్దాల స్నేహం ఉందని, ఆయనపై ఎప్పుడూ విమర్శలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయనని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే విజయసాయిరెడ్డి తాను పార్టీ పెట్టినా రాజకీయంగా ఏ మేరకు నిలదొక్కుకుంటారు? లేక పవన్ తో సత్సంబంధాలున్న కారణంతో జనసేనలో చేరతారా? అన్నది త్వరలోనే తేలనుంది. పార్టీ పెడితే చేతులు కాల్చుకున్నట్లేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## ఛత్తీస్గఢ్లో 28 మంది మావోయిస్టుల లొంగుబాటు

నారాయణ్ పూర్ ఛత్తీస్గఢ్లోని బస్తర్ డివిజన్ నారాయణ్పుర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు, పీఎల్జీఏ, ఏరియా కమిటీ సభ్యులు, మిలటరీ దళం కమాండర్, ఎల్ఓఎస్, జనతం సర్కార్ సభ్యులు ఉన్నారు. దండకారణ్యంలో కీలకంగా వ్యవహరించిన వీరిపై రూ.89 లక్షల రివార్డు ఉన్నట్లు ఐజీ సుందర్రాజ్ వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బస్తర్ డివిజన్లో 287 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు.

## కాంగ్రెస్ ఏకగ్రీవాలకు 25 లక్షలు

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. మరోవైపు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలకు వెళ్లకుండా ఏకగ్రీవం చేయడంపై దృష్టిపెట్టారు. ఇప్పటికే ఏకగ్రీవ పంచాయతీలకు నగదు ప్రోత్సాహకం ఇస్తామని మంత్రులు ప్రకటిస్తున్నారు. తాజాగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బంపర్ ఆఫర్ ఇచ్చారు.తన నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీం చేస్తే రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు. అయితే ఏకగ్రీవం అయ్యే సర్పంచ్ కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి అయి ఉండాలని కండీషన్ పెటారు. ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తే.. తాను మరో రూ.15 లక్షలు ఇస్తానని ప్రకటించారు. మొత్తం రూ.25 లక్షలు వస్తాయని తెలిపారు. మొత్తం గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నిధులను తన ఎమ్మెల్యే ఫండ్, తన కూతురు ఎంపీ ఫండ్ నుంచి ఇస్తానని ప్రకటించారు.కడియం ఆఫర్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఇది ప్రలోభ పెట్టడమే అని పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం కూడా రూ.10 లక్షలు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా ఎన్నికల ఖర్చు తగుగ్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఇక తాజాగా కడియం సొంతంగా రూ.15 లక్షలు ప్రకటిచడం ప్రలోబపెట్టమే అని మండిపడుతున్నారు. గ్రామాల్లో మాత్రం ఈ ఆఫర్ బాగుందని చర్చించుకుంటున్నారు.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా గ్రామీణుల్లో ఎక్కువగా కోపంగా ఉన్నారు. దీంతో ఎన్నికలకు వెళితే గెలుపు అంత ఈజీ కాదని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అందుకే ఏకగ్రీవంవైపు మొగ్గు చూపుతున్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థులనే ఎన్నుకోవాలని కండీషన్ పెట్టడంపై మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు వచ్చిన ఆఫర్‌ను వినియోగించుకుందాం అని భావిస్తున్నారు.

## భారీగా పడిన కొబ్బరికాయల ధరలు

కాకినాడ, నవంబర్ 26, కొబ్బరికాయలు ధరలు పెరగడంతో రైతులు, వ్యాపారులు ఆనందంలో మునిగిపోయారు. గత నాలుగు- ఐదు నెలలుగా పెరిగిన ధరలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా ధరలు పడిపోతున్నాయి. 1000 కొబ్బరికాయలకు గతంలో రూ. 26 వేలు పలుకగా.. ఇప్పుడు రూ. 10 వేలకు వచ్చింది. దీంతో ధర మరింత తగ్గుతుందేమోనని రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. కాగా, పండుగలు లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి పెరగడం వంటి కారణాలతో ధరలు తగ్గాయని చెబుతున్నారు.గత కొద్దికాలంగా కొబ్బరి ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో కొబ్బరి రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ ఏడాది జూన్ నుంచి పెరుగుదల కనిపించింది. వెయ్యి కొబ్బరికాయలకు రూ. 26 వేల వరకు ధర పలికింది. కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఇటీవల కొబ్బరికాయల ధరలు పెరగడంతో వ్యాపారులు కూడా సంతోషించారు. పెరిగిన ధరలు సుమారు 4 నెలలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా కొబ్బరి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.కాగా, ధర పెరిగిందని.. వ్యాపారులు కూడా లక్షల్లో కొబ్బరి నిల్వ కాయలను కొనుగోలు చేసి నిల్వ చేశారు. ఈ క్రమంలో కొబ్బరి వెయ్యి కాయలు దాదాపు రూ. 10 వేలు మాత్రమే పలుకుతున్నాయి. ధర పతనం కావడంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. ఒకేసారి కొబ్బరి ధర ఇంతలా పతనం కావడం ఎప్పుడూ జరగలేదని వ్యాపారులు పేర్కొంటున్నారు.కొబ్బరి ధరలు పడిపోవడానికి కొన్ని కారణాలను చెబుతున్నారు. ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరికి డిమాండ్ కూడా తగ్గింది. అంతేకాకుండా కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉంది. దీంతో కొబ్బరి ధర పతనమైందని చెబుతున్నారు. కాగా, ధర పెరిగితేనే తాము నష్టాల నుంచి బయటపడతామని వ్యాపారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కొబ్బరి ధరలు మరింత త గ్గు తా యే మో న ని ఆ ం దో ళ న చెందుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. అయితే అందులో ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో రైతులు కొబ్బరి సాగు చేస్తున్నారు. గతేడాది నుంచి కొబ్బరి ధర రూ. 10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయలతో పాటు నిల్వ కొబ్బరి కాయల ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాలైనా తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగా తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసొచ్చింది. దీంతో జూన్- జులై సమయంలో ధర రూ. 22 వేలు పలికింది.ఇక లంక గ్రామాల్లో అయితే.. వెయ్యి కొబ్బరి కాయల ధర రూ. 23 వేల వరకూ పలికింది. కానీ ఇప్పుడు కొబ్బరి ధర రూ. 10 వేల దగ్గర కదలాడుతోంది.

దీంతో మరింత తగ్గుతుందేమోనని రైతుల్లో ఆందోళన నెలకొంది.

## కొత్త జిల్లాలు... కొత్త మండలాలు...

విజయవాడ, నవంబర్26, పీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. అనంతరం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే అద్దంకి, పీలేరు, బనగానపల్లె, మడకశిర, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజన, కొత్త మండలాల ఏర్పాటుపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సమర్పించిన నివేదికపైనా చర్చించారు. ఈ క్రమంలోనే ఏపీలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే ముందుగా ప్రచారంలో ఉన్నట్లుగానే మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మరోవైపు ఏపీలో కొత్తగా మరో ఐదు రెవెన్యూ డివిజన్లు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రతిపాదనకు కూడా సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. వీటితో పాటుగా కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం విభజించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆదోని మండలం విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయనున్నారు.మరోవైపు రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన, కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుపై అధ్యయనం చేసేందుకు మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడుతోమంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ వివిధ ప్రాంతాలలో పర్యటించి అభిప్రాయాలను తెలుసుకుంది. అనంతరం నివేదిక తయారు చేసిన మంత్రుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా కసరత్తు చేశారు. అనంతరం మార్కాపురం ప్రజల చిరకాల కోరికను నెరవేరిస్తూ మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసేందుకు అంగీకరించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న మదనపల్లెను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు.

ఏపీలో కొత్త జిల్లాలు
మార్కాపురం
మదనపల్లె
పోలవరం

ఏపీలో కొత్త రెవెన్యూ డివిజన్లు
అద్దంకి
నక్కపల్లి
పీలేరు
బనగానపల్లె
మడకశిర

కొత్త మండలం
కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని పెద్దహరివనం

## పరకామణి కేసులో ట్విస్టులు

తిరుమల, నవంబర్ 26,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. టీటీడీ లడ్డు వివాదం నుంచి కల్తీ మద్యం కేసు వరకు వారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో కుంభకోణాల కంటే అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతల వ్యవహార శైలి మూలంగా కేసులు నమోదవుతుండడం విశేషం. తాజాగా తిరుమల పరకామణి కేసులో టీటీడీ మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి కి నోటీసులు ఇచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో కరుణాకర్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించినట్లు అవుతోంది. ఎందుకంటే ఆయన టీటీడీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే పరకామణి ఘటన జరిగింది. అందుకే తాజాగా నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

పరకామణి చోరీ కేసులో రవికుమార్ నిందితుడు. అప్పటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదుదారుడు. అయితే మధ్యలో లోక్ అదాలత్ లో ఫిర్యాదుదారుడిగా ఉన్న సతీష్ రెడ్డి కేసు రాజీ చేసుకున్నారు. దీంతో కేసు కొట్టివేతకు గురయింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఒకటి దాఖలు అయింది. దీంతో కోర్టు విచారణకు ఆదేశించడంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. లోతైన విచారణ జరుగుతున్న సమయంలో ఫిర్యాదు చేసి రాజీ చేసుకున్న సీఐ సతీష్ కుమార్ ను విచారించింది సిట్. రెండోసారి విచారణకు వస్తుండగా మార్గమధ్యలో ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి పై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. హత్య ఆనవాళ్లు కనిపించాయి. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. సతీష్ ది ఆత్మహత్యగా పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసులు హత్య కోణంలో విచారణ చేస్తుంటే ఆత్మహత్యగా ఎలా పరిగణిస్తారు అన్నది ఇప్పుడు ప్రశ్న. అలాగే టిటిడి పరకామణి నగదు చోరీకి సంబంధించిన కేసు రాజీ చేస్తుంటే టీటీడీ అధ్యక్షుడిగా ఏం చేస్తున్నారని ప్రత్యేక దర్యాప్తు బృందం అడిగే అవకాశం ఉంది. ఒకవైపు ఈ చోరీ కేసులో టీటీడీ పాత్రతో పాటు సతీష్ మరణం పై ఆత్మహత్యగా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని.. భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రశ్నించే అవకాశం ఉంది.

## శాలిబండ అగ్ని ప్రమాదం.. ఇద్దరు వ్యక్తులు మృతి



హైదరాబాద్ హైదరాబాద్లోని పాతబస్తీ శాలిబండలో సోమవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. చికిత్స పొందుతూ షాపు యజమాని శివకుమార్, అలాగే గాయపడిన మరొక వ్యక్తి మంగళవారం రాత్రి మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. మరో ఐదుగురు వ్యక్తులకు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుంది.

# లోకల్ ఫైట్ కు ఏపీ రెడీ...

విజయవాడ, నవంబర్ 26, ఈ గట్టున లోకల్ ఫైట్ పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. ఆ గట్టున స్థానిక సమరం ఊరిస్తోంది. తెలంగాణలో ఇప్పటికే వాయిదాల మీద వాయిదాలు పడ్డ లోకల్ బాడీ ఎన్నికలు..రెడీ టు ఫైట్‌గా మారాయి. ఇక ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అవుతోంది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేస్తున్నాయ్. బిగ్ ఫైట్ అయిపోయి అప్పుడే 18 నెలలు అవుతోంది. నెక్స్ట్ జరగబోయే ఎన్నికలకు ఇప్పుడొచ్చే లోకల్ బాడీ పోల్సే కీలకం. అందుకే స్థానిక పోరుపై ఇప్పటి నుంచే ఏపీలో రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ సిద్ధమవుతోందట. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను రెడీ చేసుకుంటుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. 2026 మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టంలో ఉంది. దాంతో జనవరిలోనే ఎన్నికలకు వెళ్లే ఎలా బాగుంటుందని భావిస్తోందట కూటమి సర్కార్.అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. ఒకవేళ అప్పటిలోగా కులగణన పూర్తి కాకపోతే మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట పంచాయతీలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని మున్సిపాలిటీలు, ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.అధికార ధీమాతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు లోకల్ ఫైట్‌కు సై అంటున్నారు. విపక్ష వైసీపీలో మాత్రం డైలమాలో కనిపిస్తోంది. ఫ్యాన్ పార్టీ లీడర్లు ఎవరూ స్థానిక ఎన్నికలపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌లో 99 శాతం స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అప్పట్లో అధికారం అండతో మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా ఆ పార్టీ నేతలు చక్రం తిప్పారన్న చర్చ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో లీడర్లు, కార్యకర్తలు నిరాశలో ఉన్నారు. గతంలో ఉన్నంత యాక్టీవ్‌గా కనిపించడం లేదు.గతంలో ఏకపక్ష విజయాలను సాధించిన వైసీపీ..ఇప్పుడు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికీ ఆ పార్టీకి చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జులు లేరు. ఒకవేళ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నా..పెద్దగా యాక్టీవ్‌గా పనిచేయడం లేదు. పైగా రాష్ట్రస్థాయిలో కూడా వైసీపీ స్థానిక ఎన్నికలపై ఎలాంటి ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టినట్లు కనిపించడం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమికి..పవర్ కోల్పోయి విపక్షంలో ఉన్న వైసీపీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద పరీక్షగా మారబోతున్నాయి.అయితే జనరల్ ఎలక్షన్స్‌లో ఓడి..జగన్ సొంత ఇలాకాలో రెండు జడ్పీటీసీ సీట్లను కోల్పోయిన వైసీపీ..లోకల్ పోరుపై ఎటూ తేల్చుకోలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ పోటీ చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటోందట ఫ్యాన్ పార్టీ. లోకల్ లీడర్లు మాత్రం పార్టీ అండగా ఉంటేనే తాము ఎన్నికల బరిలోకి దిగుతామని అంటున్నారట. పార్టీ భరోసా ఇవ్వాలంటే నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు యాక్టీవ్‌గా పనిచేస్తే స్థానిక నేతలకు ధైర్యం ఉంటుంది. కానీ వైసీపీలో చాలా చోట్ల ఇంచార్జులు, లీడర్లు చురుకుగా పనిచేయడం లేదు.లోకల్ బాడీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే నియోజకవర్గ ఇంచార్జుల మార్పులు చేర్పులు చేస్తున్నారట జగన్. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకున్న జగన్..యాక్టీవ్‌గా పని చేయకుంటే ఆల్టర్నేట్ చేసుకుంటానని తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధినేత లీడర్లకు దిశానిర్దేశం చేసినట్లు టాక్ నడుస్తోంది.అధికారంలో ఉన్న కూటమి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన టైమ్ అని లెక్కలు వేసుకుంటోందట. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉంది. ఇంకా మూడేళ్లు ప్రభుత్వం ఉంటుంది. అధికారం కలిసి వస్తుందని..మెజార్టీ స్థానాలు గెలుచుకోవచ్చని స్కెచ్ వేస్తోందట. కూటమి పార్టీలు కూడా ఎవరికి వారుగా తమ బలం పెంచుకునేందుకు స్థానిక ఎన్నికలే సరైన ఫ్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నాయట. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా బలపడాలనుకుంటున్న బీజేపీ..జిల్లా కమిటీలను యాక్టీవ్ చేసి..తమకు క్యాడర్, లీడర్లు ఉన్న చోట్ల..టికెట్లు తీసుకొని గెలిచి తీరాలని ప్లాన్ చేస్తోందట.అటు జనసేన కూడా గోదావరి జిల్లాలతో పాటు..రాయలసీమ జిల్లాల్లో సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేస్తోందట. టీడీపీ ఓవరాల్‌గా రాష్ట్రంలో అన్ని జడ్పీ ఛైర్మన్ స్థానాలు, మున్సిపల్ పీఠాలు, మేయర్ పదవులు స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందట. ఏపీ స్థానిక సమరం షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందా? ఒకవేళ లోకల్ బాడీ పోల్స్ వస్తే పార్టీల స్ట్రాటజీస్ ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి.

# యూనియన్ బ్యాంకులో అగ్నిప్రమాదం



గుడివాడ యూనియన్ బ్యాంక్ లో అగ్ని ప్రమాదం జరిగింది. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది రావడంతో పెను ప్రమాదం తప్పింది. బైపాస్ రోడ్డులోనీ బ్యాంక్ కార్యాలయం నుండి పొగలు రావడంతో స్థానికులు అగ్ని మాపక శాఖకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది, బ్యాంక్ అద్దాలు పగల కొట్టి మంటలను అదుపు చేశారు.

ప్రమాదంలో బ్యాంకులోని కంప్యూటర్లు,ఫర్నిచర్ దగ్ధం అయ్యాయి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని బ్యాంక్ అధికారులు తెలిపారు. అగ్నిమాపక శాఖ అధికారులు సకాలంలో రావడంతో పెద్దగా నష్టం జరగలేదనీ అధికారులు చెప్పారు

# పవర్ షేరింగ్ గేమ్ కు తెర...

బెంగళూరు, నవంబర్ 26, (న్యూస్ పల్స్) కర్నాటక పవర్ షేరింగ్ గేమ్ కి తెరపడినట్లే కనిపిస్తోంది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య వివాదం ముగిసినట్లే అనిపిస్తోంది. ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు ముగుస్తుండగా కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ కి సీఎం సీటు అప్పగించాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఇదే క్రమంలో అటు సిద్ధరామయ్య, ఇటు డీకే వర్గం ఢిల్లీ వెళ్లి అధిష్టానం పెద్దలతో భేటీ కావటం ఆసక్తిని రేకెత్తించింది. అయితే, ఇంతలోనే ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించగా, ఆయనకు తామంతా సహకరిస్తామని డీకే శివకుమార్ తేల్చి చెప్పటంతో ఈ పొలిటికల్ డ్రామాకి తెరపడినట్లు కనిపిస్తోంది.ఇప్పటికే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ అయిన సిద్ధరామయ్య క్యాబినెట్ విస్తరణ కోసం అధిష్టానం నుంచి అనుమతి కోరారు. దీని ద్వారా మరో ఏడాదిన్నర పాటు తన సీఎం సీటు సేఫ్ అని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి కావటంతో అధికార పంపిణీ జరగాల్సిందేనంటూ డీకే శివకుమార్ క్యాంప్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ఢిల్లీకి వెళ్లారు. సీఎం పదవికి డీకే శివకుమార్ అన్ని విధాలుగా అర్హుడని చెబుతున్నారు. ఈ వ్యవహారం నడుస్తున్న క్రమంలోనే డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ మరింత హీట్ పెంచింది.ఎక్కడ కృషి ఉంటుందో అక్కడే ఫలితం ఉంటుంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. డీకే ట్వీట్ వెనుకున్న మర్మం ఏంటో అని అంతా చర్చించుకున్నారు. ఇంతలో సిద్ధరామయ్య అధిష్టానం పెద్దల దగ్గర ఈ పంచాయితీ తేల్చుకోవటం, వెంటనే డీకే క్లారిటీ ఇవ్వటంతో ఈ వివాదం ఇప్పటికి ముగిసినట్లుగానే కనిపిస్తోంది. అయితే, డీకే వర్గం దీనికి ఒప్పుకుంటుందా? మళ్లీ అసంతృప్తి జ్వాలలు రగులుతాయా? అన్నది హాట్ టాపిక్ గా మారింది.కర్నాటకలో నాయకత్వ మార్పుపై పెద్ద ఎత్తున ఊహాగానాలు కొనసాగాయి. ఈ వ్యవహారం కాంగ్రెస్ శ్రేణుల్లో హీట్ పెంచింది. ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో మాట్లాడిన డీకే.. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ పదవిలో శాశ్వతంగా ఉండలేను అని అనడం చర్చకు దారితీసింది. దీంతో ఒక్కసారిగా పవర్ షేరింగ్ వ్యవహారం తెర మీదకు వచ్చింది. సిద్ధరామయ్య సీఎంగా రెండున్నరేళ్లు గడిచిపోయాయి, దీంతో ముఖ్యమంత్రి పగ్గాలు డీకేకి అప్పగించాలంటూ ఆయన వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సిద్ధరామయ్య సీఎం అయ్యారు. అయితే, రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని నాడు ఒప్పందం చేసుకున్నట్లు సమచారం. దీంతో నాయకత్వ మార్పుపై కొన్ని నెలలుగా విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో డీకే చేసిన వ్యాఖ్యలు హీట్ పెంచాయి. నాయకత్వ మార్పు గురించి కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చేందుకు డీకే మద్దతుదారులు ఢిల్లీకి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. డీకేకు సీఎం పగ్గాలు అప్పజెప్పాలని వారు కోరారట. అయితే, పూర్తి ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని ముందు నుంచి సిద్ధరామయ్య తెగేసి చెబుతున్నారు. చివరికి ఆయన అనుకున్నట్లే జరిగిందన్న అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# పదవుల పందరానికి సిద్ధం

కాకినాడ, నవంబర్ 26, తెలుగుదేశం పార్టీ కూటమిలో చాలామంది నేతలు ఇంకా పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. వారి విషయంలో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల వరకు చాలామంది నేతలకు ఓకే చేశారు. అయితే వాటికి మించిన స్థాయి పదవులు ఆశిస్తున్న వారి విషయంలో మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. ఎందుకంటే పెద్ద పెద్ద పెదవులు భర్తీ చేయడానికి ఆ సమయం రావాలి. ముఖ్యంగా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులను ఖాళీ అయినప్పుడు మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. అయితే 2026లో భారీ స్థాయిలో ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ ఖాళీలు ఏర్పడతాయి. తప్పకుండా అప్పుడు నేతలను సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారు, పార్టీకి ప్రచారం చేసిన వారు, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లినవారు పదవులు ఆశిస్తున్నారు. వారికి ఒక క్రమ పద్ధతిలో పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.సీనియర్ నేతల్లో ప్రధానంగా యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, వంగవీటి రాధాకృష్ణ, పిఠాపురం వర్మ, బుద్ధ వెంకన్న వంటి నేతలకు సర్దుబాటు చేయాల్సి ఉంది. ఇప్పటికే అశోక్ గజపతి రాజుకు లైన్ క్లియర్ చేశారు. ఆయన హోదాకు తగ్గట్టు గవర్నర్ పదవి ఇప్పించారు. ఇప్పుడు యనమల రామకృష్ణుడు కు ఏదో ఒక పదవి ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే ఆయన రాజ్యసభ పదవి కోరుకుంటున్నారు. ఒకసారి పెద్దల సభలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. అంటే ఈ ఏడాదిలో ఆయనకు ఛాన్స్ వచ్చినట్టే. మరోవైపు దేవినేని ఉమామహేశ్వరరావుకు సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆయన వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం మైలవరం టికెట్ ను వదులుకున్నారు. తప్పనిసరిగా ఆయనకు ఎమ్మెల్సీ కానీ.. రాజ్యసభ కానీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాజేంద్రప్రసాద్ సైతం పార్టీ వాయిస్ ను గట్టిగానే వినిపించారు. స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీని సజీవంగా నిలబెట్టారు. రాజేంద్రప్రసాద్ తో పాటు బుద్ధ వెంకన్న లాంటి నేతలు 2014లో ఎమ్మెల్సీ పదవులు అందుకున్నారు. వారికి ఇప్పుడు అవే పదవులు ఇవ్వాల్సి ఉంది. వంగవీటి రాధాకృష్ణతోపాటు పిఠాపురం వర్మ పార్టీ కోసం త్యాగాలు చేయడమే కాదు.. కూటమి పార్టీలకు మద్దతుగా ప్రచారం చేశారు. వారికి సైతం ఎమ్మెల్సీ పదవులు సర్దుబాటు చేయాల్సి ఉంది.ఇప్పటివరకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల ఎంపిక జరిగింది. మూడు పార్టీలకు ప్రాధాన్యం దక్కింది. నేతలు నేతలు వారి స్థాయి బట్టి పదవులు కేటాయించారు.

అయితే ఇప్పుడున్న మిగిలిన నేతలు అంతా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నవారే. ప్రస్తుతం 30 మందికి పైగా వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉన్నారు. ఏడు రాజ్యసభ సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయి. ప్రాధాన్యత క్రమంలో 2028 వరకు ఇవన్నీ ఖాళీ కానున్నాయి. ఇప్పటికే ఓ ఐదు ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కానీ చైర్మన్ ఆమోదించలేదు. అయితే పదవీ విరమణ చెందిన వారి స్థానంలో తప్పకుండా కూటమికి లభిస్తాయి. వచ్చే ఏడాది ఓ మూడు రాజ్యసభ స్థానాలతో పాటు 10 వరకు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే మొత్తం ఖాళీల భర్తీ జరగనుంది. వెయిటింగ్ లిస్టులో ఉన్న టిడిపి నేతలకు పదవులు లభిస్తాయి. ఆపై 13 జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ పోస్టులు సైతం కొందరికి ఇచ్చే అవకాశం ఉంది. అలా వారందరినీ సర్దుబాటు చేస్తారు చంద్రబాబు. ఒక విధంగా చెప్పాలంటే 2026 పదవుల జాతర అని చెప్పవచ్చు.

# పవర్ షేరింగ్ గేమ్ కు తెర...

బెంగళూరు, నవంబర్ 26, (న్యూస్ పల్స్) కర్నాటక పవర్ షేరింగ్ గేమ్ కి తెరపడినట్లే కనిపిస్తోంది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య వివాదం ముగిసినట్లే అనిపిస్తోంది. ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు ముగుస్తుండగా కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ కి సీఎం సీటు అప్పగించాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఇదే క్రమంలో అటు సిద్ధరామయ్య, ఇటు డీకే వర్గం ఢిల్లీ వెళ్లి అధిష్టానం పెద్దలతో భేటీ కావటం ఆసక్తిని రేకెత్తించింది. అయితే, ఇంతలోనే ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించగా, ఆయనకు తామంతా సహకరిస్తామని డీకే శివకుమార్ తేల్చి చెప్పటంతో ఈ పొలిటికల్ డ్రామాకి తెరపడినట్లు కనిపిస్తోంది.ఇప్పటికే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ అయిన సిద్ధరామయ్య క్యాబినెట్ విస్తరణ కోసం అధిష్టానం నుంచి అనుమతి కోరారు. దీని ద్వారా మరో ఏడాదిన్నర పాటు తన సీఎం సీటు సేఫ్ అని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి కావటంతో అధికార పంపిణీ జరగాల్సిందేనంటూ డీకే శివకుమార్ క్యాంప్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ఢిల్లీకి వెళ్లారు. సీఎం పదవికి డీకే శివకుమార్ అన్ని విధాలుగా అర్హుడని చెబుతున్నారు. ఈ వ్యవహారం నడుస్తున్న క్రమంలోనే డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ మరింత హీట్ పెంచింది.ఎక్కడ కృషి ఉంటుందో అక్కడే ఫలితం ఉంటుంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. డీకే ట్వీట్ వెనుకున్న మర్మం ఏంటో అని అంతా చర్చించుకున్నారు. ఇంతలో సిద్ధరామయ్య అధిష్టానం పెద్దల దగ్గర ఈ పంచాయితీ తేల్చుకోవటం, వెంటనే డీకే క్లారిటీ ఇవ్వటంతో ఈ వివాదం ఇప్పటికి ముగిసినట్లుగానే కనిపిస్తోంది. అయితే, డీకే వర్గం దీనికి ఒప్పుకుంటుందా? మళ్లీ అసంతృప్తి జ్వాలలు రగులుతాయా? అన్నది హాట్ టాపిక్ గా మారింది.కర్నాటకలో నాయకత్వ మార్పుపై పెద్ద ఎత్తున ఊహాగానాలు కొనసాగాయి. ఈ వ్యవహారం కాంగ్రెస్ శ్రేణుల్లో హీట్ పెంచింది. ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో మాట్లాడిన డీకే.. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ పదవిలో శాశ్వతంగా ఉండలేను అని అనడం చర్చకు దారితీసింది. దీంతో ఒక్కసారిగా పవర్ షేరింగ్ వ్యవహారం తెర మీదకు వచ్చింది. సిద్ధరామయ్య సీఎంగా రెండున్నరేళ్లు గడిచిపోయాయి, దీంతో ముఖ్యమంత్రి పగ్గాలు డీకేకి అప్పగించాలంటూ ఆయన వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సిద్ధరామయ్య సీఎం అయ్యారు. అయితే, రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని నాడు ఒప్పందం చేసుకున్నట్లు సమచారం. దీంతో నాయకత్వ మార్పుపై కొన్ని నెలలుగా విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో డీకే చేసిన వ్యాఖ్యలు హీట్ పెంచాయి. నాయకత్వ మార్పు గురించి కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చేందుకు డీకే మద్దతుదారులు ఢిల్లీకి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. డీకేకు సీఎం పగ్గాలు అప్పజెప్పాలని వారు కోరారట. అయితే, పూర్తి ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని ముందు నుంచి సిద్ధరామయ్య తెగేసి చెబుతున్నారు. చివరికి ఆయన అనుకున్నట్లే జరిగిందన్న అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# సర్కార్ లో ఇంటి దొంగలు ఎవరు...

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 5 లక్షల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే కీలకమైన ప్రభుత్వ ఉత్తర్వు ముసాయిదా దశలోనే లీక్ కావడంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారాన్ని లీక్ చేసిన వారిని త్వరలోనే పట్టుకొని తప్పకుండా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.డ్రాఫ్ట్ దశలో ఉన్న ముఖ్యమైన ఆర్డర్లు, జీవోలు సచివాలయం నుంచి మాయమై, అవి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుతుండటాన్ని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంది. ఈ లీకుల వెనుక ఎవరున్నారు? సమాచారాన్ని ఎక్కడి నుంచి బయటికి పంపుతున్నారు? అనే అంశాలపై సమగ్ర విచారణ ప్రారంభించిన ఇంటెలిజెన్స్ విభాగం లోతుగా ఆరా తీస్తోంది.డ్రాఫ్ట్ దశలో బయటికి ఎలా పోతున్నాయి? బీఆర్ఎస్ కు సమాచారం ఇస్తున్నదెవరు? అన్నది నిగ్గుతేల్చే పనిలో ప్రభుత్వం పడింది.ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ ఫార్మేషన్ పాలసీ' వెనుక 5 లక్షల కోట్ల భూ కుంభకోణం ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో రూ. 50 వేల కోట్లను ముఖ్యమంత్రి తన జేబులో వేసుకోవాలని చూస్తున్నారని, ఇది దేశంలోనే అతి పెద్ద స్కాం అని విమర్శించారు. దీనిపై కౌంటర్ ప్రెస్ మీట్ పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు? తాము ఎలాంటి కొత్త జీవో ఇవ్వలేదని, బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జీవోనే తాము ఫాలో అవుతున్నామని స్పష్టం చేశారు. తాము ఇంకా అలాంటి జీవోనే ఇవ్వలేదంటూ వివరణ ఇచ్చారు. అయితే, "మీరు జీవో ఇవ్వకుండానే అది బీఆర్ ఎస్ కు ఎలా వెళ్లింది?" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా? మంత్రి దీనిపై దాటవేశారు. ముసాయిదా దశలో ఉన్న అత్యంత గోప్యమైన జీవోలు ప్రతిపక్షానికి చేరుతుండటం 'ఇంటి దొంగల' పనే అని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ అంతర్గత సమాచారాన్ని ఎవరు లీక్ చేస్తున్నారు? కీలక దస్త్రాలు ఎలా బయటికి వెళ్తున్నాయ్? అనే అంశాలపై ఇంటెలిజెన్స్ విభాగం దృష్టి సారించింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46 ను రద్దు చేసి , బిసిలకు 42 శాతంతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు రోడ్డుపై బిసి సంఘం నాయకులు బైటాయించారు. దీంతో ట్యాంక్ బండ్ నుండి హిమాయత్ నగర్ లిబర్టీ చౌరస్తా వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. ఆందోళన చేస్తున్న బిసి సంఘ నాయకులతో వాహనదారులు ఘర్షణకు దిగారు. వాహనాలు కిలోమీటర్ మేర నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో బిసి సంఘం నాయకులు ఆందోళన విరమించారు.

# 12 రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్

న్యూఢిల్లీ, నవంబర్ 26, (న్యూస్ పల్స్) దేశంలోని 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరుగుతోంది. ఓటరు జాబితాను శుద్ధి చేస్తున్నారు. ఇందులో నకిలీ ఓట్లు, రెండు మూడు ఓట్లు ఉన్నవారిని తొలగిస్తున్నారు. సరైన పత్రాలు లేనివారిని, నకిలీ పత్రాలతో ఓటుహక్కు పొందినవారిని తొలగిస్తున్నారు. ఇందులో ఉత్తరప్రదేశ్ కూడా ఒకటి. నేపాల్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా వచ్చి గోరఖ్‌పూర్ నుంచి గౌతమ బుద్ధనగర్ వరకు లఖీన్‌పూరిఖేరీ, బెహ్రాయిచ్, ఫిల్‌బిత్ జిల్లాల్లో నేపాలీలు ఎక్కువ. సరిహద్దు జిల్లాల్లో మదరసాలు ఉన్నాయి. ముస్లింలు కూడా అక్రమంగా ఉంటున్నారు. పశ్చిమబెంగాల్ నుంచి పారిపోయిన బంగ్లాదేశీయులు ఉత్తరప్రదేశ్‌కు వస్తున్నారు. దీంతో యోగి ఆదిత్యనాథ్ అప్రమత్తమయ్యారు.పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారిని గుర్తించి డిటెన్షన్ సెంటర్లలో పెట్టాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. ఈ డిటెన్షన్ సెంటర్లు అసోంలో ఉన్నాయి. ఇప్పుడు యూపీలో కూడా ఏర్పాటు చేశారు. డిటెన్షన్ సెంటర్లలో అక్రమంగా వచ్చినవారిని ఉంచి.. వారి ఇంతకాలం ఎలా ఉన్నారు. ఏం చేశారు. నకిలీ పత్రాలు ఎలా పొందారు.. తదితర వివరాలు సేకరించి తప్పు చేస్తే శిక్ష విధిస్తారు. తర్వాత వారిని స్వదేశాలకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు యోగి నవంబర్ 22న కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని షామిలి, నోయిడా, సుల్తాన్‌పూర్, అలీఘడ్ ప్రాంతాల్లో నేపాల్, బంగ్లాదేశ్ మూలాలు ఉన్నవారు ఎక్కువగా ఉన్నవారు. పాకిస్తానీలు కూడా ఎక్కువగా ఉన్నారు. పాస్‌పోర్టు గడువు ముగిసినా అక్రమంగా ఉంటున్నారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఇది ముస్లిం లీగ్ రాజకీయాలకు కేంద్ర బిందువు. వలసవాదులను ఇంతకాలం ఏమీ అనలేదు. ఇప్పుడు ఎస్ఐఆర్‌తో ఏరివేస్తున్నారు.కొందరు అక్రమంగా పత్రాలు పొందినవారు ఉన్నారు.బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైంది. దీంతో 2026, 2027లో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఇప్పుడు ఎస్ఐఆర్ అమలు చేస్తున్నారు. నవంబర్ 4న ప్రక్రియ మొదలైంది. డిసెంబర్ 4 వరకు పూర్తి చేయనున్నారు. చనిపోయినవారిని తొలగించడం, వలస వెళ్లినవారి పేర్లు తొలగించడం, రెండు మూడు ఓట్లు ఉన్నవారిని గుర్తించి ఏరివేయడం జరుగుతోంది. అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది.ఎస్ఐఆర్ ప్రక్రియను పశ్చిమబెంగాల్, కేరళ వ్యతిరేకిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ దీనిపై పెద్ద పోరాటమే చేస్తున్నారు. కానీ ఏవీ ఫలించడం లేదు. కోర్టును ఆశ్రయించినా ఉపశమనం దక్కలేదు. దీంతో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించి ఏరివేస్తున్నారు. కొందరు పారిపోతున్నారు. ఇక కేరళ కూడా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడ కూడా నకిలీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో కేరళ ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది

# లోకల్ వ్యూహాల్లో నేతలు

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు వేళయింది. వరసగా పంచాయతి, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. జీహెచ్ఎంసీలో పై చేయి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ ను ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరించడమే కాకుండా వార్డుల సంఖ్య కూడా పెరగనుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం లభించింది. ఈసారి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను హస్తగతం చేసుకునేందుకు అవసరమైన వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది... ఇక పంచాయతీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు వీలుగా కాంగ్రెస్ ఇప్పటికే అనేక వరాలు ప్రకటించింది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీని ప్రారంభించింది. ప్రధానంగా మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకుని ఈ నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే తీసుకుందని చెప్పాలి. దీంతో పాటు అనేక జిల్లాలకు సంబంధించిన కీలకమైన ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికల వ్యూహంలో భాగంగానే లోకల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాలు తీసుకుందని అనుకోవచ్చు. బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతుంది. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన వరసగా ఇక నియోజకవర్గాల స్థాయి పర్యటనలు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు ఇప్పటికే కేటీఆర్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు.త్వరలోనే ఆయన టూర్ షెడ్యూల్ ను వెలువరించే అవకాశాలున్నాయి. బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. బీజేపీ ముఖ్యనేతలతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమావేశం నిర్వహించారు. లోకల్ ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వంటి వాటిపై రామచందర్ రావు నేతలతో చర్చించారు. మొత్తం మీద మరో మూడు నుంచి నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల హీట్ ఉండనుంది.

3 దశల్లో ఎన్నికలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థలకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని షెడ్యూల్ ప్రకటించారు. నేటి నుంచి తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. రాష్ట్రంలోని 31 జిల్లాలకు సంబంధించి 12,733 గ్రామ పంచాయతీలకు, 1,12,288 వార్డులకు సంబంధించి ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. మూడు విడతల్లో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల్లో 11, 14, 17 తేదీల్లో జరగనున్నాయి.. తొలి దశ ఎన్నికలకు సంబంధించి రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. రెండు రోజుల వ్యవధిలో మూడు విడతల్లో ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. రాష్ట్రంలో 1.66 కోట్ల మంది ఓటర్లు ఈ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాణికుమిదిని తెలిపారు.

ఏదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం కౌంటింగ్ నిర్వహించనున్నారని రాణికుముదిని పేర్కొన్నారు. అదే రోజు పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా జరగనున్నాయి

# ముందుకు పడని ఫ్యూచర్ సిటీ అడుగులు

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ అని ప్రకటించారు. తర్వాతా ఫ్యూచర్ సిటీని ప్రకటించారు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన భారీ ప్రణాళికలు ప్రకటించారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఫ్యూచ్ సిటీ ఇందులో ముఖ్యమైనవి. కానీ ఈ ప్రాజెక్టులు దేంట్లోనూ అడుగు ముందుకు పడలేదు. ముచ్చెర్ల పల్లి ప్రాంతంలో 30,000 ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని విదేశీ పర్యటనల్లో ప్రచారం చేశారు. పెద్ద ఎత్తున పెట్టుబడులతో రావాలని కోరారు. కానీ ఇప్పటికీ అక్కడ పెద్దగా పురోగతి కనిపించడం లేదు. ఫ్యూచర్ సిటీని 30వేల ఎకరాల్లో రేవంత్ ప్రకటించారు కానీ ఇప్పటి వరకూ మాస్టర్ ప్లాన్ లేదు. దీనికి కారణం పూర్తి స్థాయిలో భూసేకరణ జరగకపోవడమే. గత ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములతో ప్రస్తుతానికి కొన్ని కేటాయింపులు చేశారు. కానీ రేవంత్ భారీ ప్రణాళిక ప్రకారం ఇంకా భారీగా భూములు సేకరించాల్సి ఉంది. అలా సేకరించాలంటే రైతులకు అక్కడ పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని చూపించాలని అనుకుంటున్నారు.అందుకే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ముగింపులో భాగంగా ఇన్వెస్టర్ల సమ్మిట్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఎలాంటి ప్రతిష్టాత్మకమైన సమావేశం అయినా హైటెక్స్ లేకపోతే మరో అదే స్థాయి కన్వెన్షన్‌లోనో నిర్వహిస్తారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఉన్నాయి..అందుకే నాలుగో సిటీగా.. ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తున్నానని.. తరచుగా చెప్పేవారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రముఖ సంస్థలు వస్తే.. ముందుగా ఫ్యూచర్ సిటీనే ఆప్షన్ గా చెప్పేవారు. ఇప్పుడు అక్కడ కొన్ని సంస్థలకు భూముల కేటాయింపులు అయ్యాయి. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. స్కిల్ యూనివర్శిటీని నిర్మిస్తున్నారు. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ మరో వైపు విస్తరించాలని రేవంత్ పట్టుదలగా ఉన్నారు. 10 సంవత్సరాల్లో 'న్యూయార్క్'లా మారేలా చేస్తామని చెబుతున్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడం, నెట్-జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ భారీ సంస్థల పెట్టుబడుల ప్రకటన రాలేదు. సీఎం సింగరేణి కాలరీస్ ను 10 ఎకరాల్లో కార్పొరేట్ గ్లోబల్ ఆఫీస్ నిర్మించాలని ఆదేశించారు . వాటితో పాటు మరికొన్ని ప్రభుత్వ సంస్థలే కార్యాలయాలు నిర్మించనున్నాయి. కానీ ఇప్పటి వరకూ అక్కడ ప్రైవేటు సంస్థల పెట్టుబడుల గురించి పెద్దగా ప్రకటనలు రాలేదు.అమరావతితో పాటు గుజరాత్, కర్ణాటకల్లో కూడా ఇలా ప్రత్యేక సిటీలు కట్టే ప్రణాళికలను అక్కడి ప్రభుత్వాలు అమలు చేసుతన్నాయి. రేవంత్ కూడా అలా ఓ సిటీని నిర్మించాలని అనుకుంటన్నారు. అక్కడ ఇంకా ఏమీ లేకపోయినా ఇన్వెస్టర్ల ఘనంగా సదస్సు నిర్వహించి భవిష్యత్ లో అక్కడే ఓ గొప్ప నగరం ఉండబోతోందని ఆయన పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేందుకు గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఆయన ఫలితాలు విజయవంతం అవ్వాలంటే ముందుకు ఫ్యూచర్ సిటీకి అవసరమైన భూములు సేకరించాలి. మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలి. కానీ ముందుగానే రేవంత్ ఫ్యూచర్ సిటీని ట్రాక్ ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత సక్సెస్అవుతుందో మాత్రం అంచనా వేయడం కష్టంగా మారుతోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సొంత నియోజకవర్గాలపైనే మక్కువ... కేసీఆర్, రేవంత్....




మెదక్, నవంబర్ 26, తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అధికార పార్టీ నేతలు తమ సొంత నియోజకవర్గాలపై చూపే ప్రత్యేక శ్రద్ధ, ఆ ప్రాంతాలకు నిధుల కేటాయింపు విషయంలో అనుసరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత పదేళ్లుగా బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిద్దిపేట, గజ్వేల్, కేటీఆర్ ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్లకు నిధుల వరద పారిందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్నారు కాబట్టి ఈ నియోజకవర్గాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే, అదే సమయంలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలను మాత్రం నిధులు అందక ఎండిపోయాయన్న విమర్శలు బలంగా వినిపించాయి. ఈ ధోరణి రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధికి అడ్డుగా నిలిచిందని అప్పట్లో ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆరోపించేవారు.ఇప్పుడు అధికార పగ్గాలు కాంగ్రెస్ చేతికి వచ్చాయి. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అయితే, ఆయన కూడా కేసీఆర్ బాటనే అనుసరిస్తున్నారనే విమర్శలు ఇప్పుడు కొత్తగా మొదలయ్యాయి. తాజాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌కు వరుస పర్యటనలు చేస్తూ, ఆ ప్రాంతానికి నిధుల వరద పారిస్తున్నారని సమాచారం. కొడంగల్ పర్యటనలో భాగంగా అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించి, మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే కాగా, అభివృద్ధి పనులన్నింటినీ దక్షిణ తెలంగాణ ప్రాంతానికే, ముఖ్యంగా వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకే తరలిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రాజెక్టుల కేటాయింపులు సైతం ఆ దిశగానే సాగుతున్నాయనే వాదనలు పెరుగుతున్నాయి.ఒక ముఖ్యమంత్రి తమ సొంత నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సహజమే అయినప్పటికీ, అది రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల అభివృద్ధిని, సమతుల్యతను దెబ్బతీయకూడదనేది ప్రజాభిప్రాయం. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై వచ్చిన విమర్శలనే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఎదుర్కొంటోంది. ప్రజలందరి పక్షాన నిలబడాల్సిన ముఖ్యమంత్రి, పాలనా యంత్రాంగం కేవలం సొంత నియోజకవర్గాలు లేదా ప్రాంతాల అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తే? ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయి. ప్రజల్లో అసంతృప్తి తలెత్తుతుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది.పదేళ్ల పాటు ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి మెదక్, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాలు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత పొందాయని భావిస్తున్న తరుణంలో, ఇప్పుడు దక్షిణ తెలంగాణలోని కొడంగల్, పరిసర ప్రాంతాలకు అదే స్థాయి ప్రాధాన్యత లభిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. ఇలా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నిధుల ప్రవాహం మారుతున్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, అన్ని నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సమాన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లేదంటే, ఈ 'సొంత నియోజకవర్గాల ప్రేమ' రాష్ట్ర అభివృద్ధికి, అన్ని ప్రాంతాల ప్రజల సంక్షేమానికి అడ్డంకిగా మారుతుంది.

# బండి సంజయ్ .. సర్పంచ్ లకు భారీ నజరానా



కరీంనగర్, నవంబర్ 26 ఎట్టకేలకు తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. తమ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే.. ఆ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని ప్రకటించారు. తాను మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని.. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు ఇవ్వడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి.. బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరుణంలో.. రాజకీయ పార్టీలు పల్లె రాజకీయాలపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకుంటే.. ఆ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని ప్రకటించారు. తాను ఒక్కసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని.. ఈ నిధులను కేంద్రం తరపున అందిస్తానని స్పష్టం చేశారు.గ్రామాలకు నిధులు సమకూర్చేది, అభివృద్ధి చేసేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే అని ఆయన తేల్చిచెప్పారు. కేంద్రం నిధుల కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ విషయాన్ని ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పిందని విమర్శించారు. అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నజరానాలు ప్రకటించి మోసం చేసిందని ఆరోపించారు. కాబట్టి.. ఆ రెండు పార్టీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, పొరపాటు చేస్తే ఐదేళ్లు నరకయాతన తప్పదని ప్రజలను హెచ్చరించారు. ప్రజలను ఏకం చేసి.. గ్రామాభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించడానికి ఈ ప్రోత్సాహక నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.బండి సంజయ్ ఈ ప్రకటన చేయడానికి కొద్దిసేపటి ముందే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రధాన అధికారిణి రాణి కుముదిని గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ పోలింగ్ మూడు దశల్లో జరగనుంది. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన ఉండగా.. నవంబర్ 27 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. డిసెంబర్ 14వ తేదీన రెండో విడత పోలింగ్ ఉండగా.. దీనికి నవంబర్ 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇక చివరి దశ ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 17వ తేదీన ఉండగా.. డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12,728 సర్పంచ్ స్థానాలకు.. 1,12,242 వార్డు స్థానాలకు ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ప్రకటన.. పల్లెల్లో తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి బీజేపీ చేస్తున్న బలమైన ప్రయత్నంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఆ జిల్లాలోని గ్రామాలకు మహర్దశ..

వరంగల్, నవంబర్26, వరంగల్ జిల్లాలోని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. నెక్కొండతో పాటు మరో ఐదు గ్రామ పంచాయితీలను (అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా) కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల అభివృద్ధి ఆకాంక్ష నెరవేరనుంది.రాష్ట్రంలో మరొక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. వరంగల్ జిల్లాలోని కీలకమైన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు పడింది. నెక్కొండ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా గుర్తించాలని కోరుతూ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నెక్కొండ విస్తీర్ణం, జనాభా దృష్ట్యా దీనిని మున్సిపాలిటీగా మార్చాల్సిన అవసరం ఉందని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రానున్న నేపథ్యంలో కీలక ఆదేశాలు ఇచ్చింది.మున్సిపాలిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే వెంటనే జారీ చేయాలని హైకోర్టు.. ప్రభుత్వాన్ని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను స్పష్టం చేసింది. ఈ తాజా ఆదేశాలు నెక్కొండ ప్రాంతంలో పరిపాలనా సంస్కరణలకు, అభివృద్ధికి త్వరలోనే బాటలు వేసే అవకాశం ఉంది.నెక్కొండను మున్సిపాలిటీగా మార్చే ప్రక్రియలో ఆరు గ్రామ పంచాయితీలను కలపాలని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. నెక్కొండతో పాటు అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా గ్రామ పంచాయితీలను కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు.

పిటిషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం.. ఈ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా గుర్తించడానికి సానుకూలత వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని ఆదేశించింది.సాధారణంగా ఒక ప్రాంతం మున్సిపాలిటీగా మారాలంటే.. దానికి తగినంత జనాభా, ఆదాయ వనరులు, చుట్టుపక్కల ప్రాంతాలతో అనుసంధానం ఉండాలి. నెక్కొండ ఈ అర్హతలను కలిగి ఉండటంతోనే హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీగా మారడం వలన ఈ ప్రాంతాలకు పట్టణ స్థాయి మౌలిక వసతులు, అదనపు నిధులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుబాటులోకి వస్తాయి.హైకోర్టు ఆదేశాలతో నెక్కొండ ప్రజల ఆకాంక్షలు నెరవేరడం స్థానికంగా రాజకీయంగా ఒక విజయం. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తాయనేది ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ చర్య, రాబోయే స్థానిక రాజకీయాలలో ఒక కీలక పరిణామంగా మారనుంది. మున్సిపాలిటీగా మారాక ఈ ప్రాంతం ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది.

# దారి మళ్లుతున్న పత్తి,బియ్యం

మహబూబ్ నగర్, నవంబర్ 26, జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు పండించిన ధాన్యం, పత్తి పంటలకు కర్ణాటకలో అధిక ధరలు లభిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధర (ఏ-గ్రేడ్ రూ. 2,389) ప్రకటించినప్పటికీ.. కర్ణాటక వ్యాపారులు క్వింటాలుకు రూ. 2,700?రూ. 3,000 వరకు చెల్లిస్తున్నారు. రైతులు రవాణా ఖర్చు ఆదా అవుతుండటంతో.. కొనుగోలు కేంద్రాలకు కాకుండా నేరుగా వ్యాపారులకు అమ్ముతున్నారు. ఫలితంగా.. రెండు లక్షల మెట్రిక్ టన్నులు అంచనా వేసినా, ఇప్పటివరకు కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు చేరింది. పత్తి విషయంలో సీసీఐ కొర్రీలు పెడుతుండటంతో.. రైతులు అటువైపే మొగ్గు చూపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా రైతులు పండించిన ధాన్యం (వడ్లు), పత్తి పంటలకు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ఊహించని డిమాండ్ ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరలు, బోనస్‌లు ప్రకటించినప్పటికీ.. కర్ణాటక వ్యాపారులు రైతుల కల్లాల దగ్గరకే వచ్చి ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేస్తుండటంతో రైతులు భారీగా తమ ఉత్పత్తులను అక్కడికే విక్రయిస్తున్నారు.రైతులు కర్ణాటక వ్యాపారులకు ధాన్యం అమ్మడానికి ప్రధాన కారణాలు ఏంటంటే.. తెలంగాణ ప్రభుత్వం ఏ-గ్రేడ్ వడ్లకు క్వింటాలుకు రూ. 2,389, సాధారణ వడ్లకు రూ. 2,369 చెల్లిస్తోంది. సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ కూడా ఇస్తామని ప్రకటించింది. కర్ణాటక వ్యాపారులు గద్వాల జిల్లాకు వచ్చి రైతుల నుంచి క్వింటాలుకు రూ. 2,700 నుంచి రూ. 3,000 వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అంటే.. తెలంగాణలో కంటే.. కర్టాటకలో అధిక ధరలు చెల్లిస్తున్నారు.ఈ ధరల వ్యత్యాసం కారణంగా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వడ్లు రావడం గణనీయంగా తగ్గింది. అంతేకాకుండా.. కర్ణాటక వ్యాపారులు కల్లాల దగ్గరే కొంటుండటంతో.. రైతులకు రవాణా ఖర్చు కూడా ఆదా అవుతోంది. కొనుగోలు కేంద్రాల్లో ఎదురయ్యే తేమ శాతం కొర్రీలు, ఆలస్యం వంటి ఇబ్బందులు లేకుండా పని త్వరగా పూర్తవుతుండటంతో రైతులు అటువైపు మొగ్గు చూపుతున్నారు.జిల్లాలో ఈ సీజన్‌లో సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందుకోసం 84 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ.. ఇప్పటివరకు కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. దీన్ని బట్టి చూస్తే.. ధాన్యం పెద్ద మొత్తంలో బహిరంగ మార్కెట్‌కు, కర్ణాటకకు తరలిపోతున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా గద్వాల జిల్లాలో పండే ఆర్ఎన్ఆర్ రకం వడ్లకు కర్ణాటకలో మంచి డిమాండ్ ఉండటంతోరైతులు వాటిని అస్సలు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం లేదుధాన్యం తరహాలోనే పత్తి విషయంలోనూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. భారత పత్తి కార్పొరేషన్ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ.. క్షేత్ర స్థాయిలో పలు కొర్రీలు పెడుతున్నాయి. అధికారులు ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనాలని సూచించినా... సీసీఐ కేవలం 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తుండటంతో ఎక్కువ పత్తి పండించిన రైతులు నష్టపోతున్నారుఅలాగే.. తేమ శాతం ఎక్కువగా ఉందని పత్తిని తిరస్కరించడం కూడా జరుగుతోంది. దీనితో విసుగు చెందిన రైతులు పత్తిని కూడా కర్ణాటకకు తరలించి అమ్ముకుంటున్నారు. దీనిపై జిల్లా డీఎస్ఓ స్వామి కుమార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ఇటీవల కాలంలో వడ్లు రావడం తగ్గిన మాట వాస్తవమేనని.. బహిరంగ మార్కెట్లో ధరలు ఎక్కువగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకుందని.. రాబోయే రోజుల్లో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎక్కువగా వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# టైట్ షెడ్యూల్ ...

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన హడావిడి షెడ్యూల్ అందరి నీఆశ్చర్యానికిగురిచేస్తోంది. "సర్దుకోవ డానికి కూడా సమయం ఇవ్వలేదు" అంటూ రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసి, కేవలం కొద్ది గంటల వ్యవధిలోనే నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. ఈరోజు నోటిఫికేషన్ ఇచ్చి, నవంబర్ 27వ తేదీనే తొలి విడత నామినేషన్ వేయమంటే, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు కనీసం తమ దరఖాస్తు పత్రాలను సిద్ధం చేసుకోవడానికి, ముఖ్య నాయకులతో సంప్రదించడానికి, ప్రణాళికలు రూపొందించడానికి కూడా సమయం లేకుండా పోయిందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మూడు విడతల్లో ఎన్నికలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి:

తొలి విడత ఎన్నికలు: డిసెంబర్ 11వ తేదీ

రెండో విడత ఎన్నికలు: డిసెంబర్ 14వ తేదీ

మూడో విడత ఎన్నికలు: డిసెంబర్ 17వ తేదీ

నామినేషన్ల షెడ్యూల్


అదే విధంగా, ఈ మూడు విడతలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ కూడా చకచకా జరగనుంది. మొదటి ఫేజ్ నవంబర్ 27వ తేదీ నుండి.. రెండవ ఫేజ్ నవంబర్ 30వ తేదీ నుండి.. మూడవ విడత డిసెంబర్ 3వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది.సాధారణంగా స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సన్నద్ధమయ్యేందుకు కొంత సమయం ఇవ్వడం ఆనవాయితీ. కానీ, ఈసారి ప్రభుత్వం ఇంత ఆగమాగంగా పంచాయితీ ఎన్నికలను నిర్వహించడం వెనుక ఉన్న కారణాలు ఏమిటన్న ప్రశ్నలు సర్వత్రా ఉదయిస్తున్నాయి.కేవలం కొద్ది రోజుల్లోనే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి, నామినేషన్ల ప్రక్రియ మొదలుకావడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండాలంటే, తగినంత సమయం ఇవ్వాలని కోరుకుంటున్నారు.

# 2వేల 200 కిలోమీటర్లకు గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, నవంబర్ 26, తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని విస్తరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ ను (ఔటర్ రింగ్ రోడ్) ఆనుకుని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీలను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ మునిసిపల్ యాక్ట్, జీహెచ్ఎంసీ యాక్ట్ ను సవరణ చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మరో కొత్త డిస్కం (మూడోది) ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డిస్కం పరిధిలోకి ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్స్ వస్తాయన్నారు.ఇక, ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ.2 కోట్ల విడుదలకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అటు 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉఊఓఅ లో కలిపుతూ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం జీహెచ్ఎంసీ కౌన్సిల్ ముందు పెట్టారు మేయర్. 2 కోట్ల వరకు పనులకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం అని కార్పొరేటర్లు అన్నారు.2007 వరకు ఓఅఊ 173 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2009కి ముందు 100 డివిజన్లు, 2009 తర్వాత 150 డివిజన్లు వచ్చాయి. 625 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ భారీగా విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరిస్తే 2వేల 200 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరణ జరిగే అవకాశం ఉంది. దీంతో ఉఊఓఅలో డివిజన్లు భారీగా పెరగనున్నాయి.పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనం ద్వారా జీహెచ్ఎంసీ పరిధి, జనాభా భారీగా విస్తరించనుంది.ఇక రాష్ట్రంలో మూడో డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్‌పై ఉన్న రూ. 59,671 కోట్ల నష్టాల భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రస్తుత డిస్కంల పరిధిలో ఉండగా.. మిషన్ భగీరథ, మెట్రో వాటర్ బోర్డులకు సంబంధించిన విద్యుత్ సరఫరాను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురానున్నారు.

# మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్లీ

## -నేడు ఆయన జయంతి




మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్ లీ... ఆయన అమెరికాలో జన్మించి, హాంకాంగ్ లో పెరిగిన కరాటే యోధుడు, నటుడు. ఆయన్ను చాలామంది 20 వ శతాబ్దంలోనే ప్రఖ్యాతి గాంచిన యుద్ధ విద్యా ప్రవీణుడిగా, సాంస్కృతిక చిహ్నంగా భావిస్తారు. కుమారుడు బ్రాండన్ లీ, కుమార్తె షానన్ లీ కూడా నటులే. తమ్ముడు రాబర్ట్ 1960వ దశకంలో హాంకాంగ్ ను ఒక ఊపు ఊపిన థండర్ బర్డ్స్ అనే సంగీత బృందంలో సభ్యుడు.బ్రూస్ లీ లో తన సినిమాల్లో చైనా సంప్రదాయాలను, జాతీయ గౌరవాన్ని ఎక్కువగా చూపించడం చేత చైనీయులు లీని అమితంగా అభిమానించేవారు. చైనీయుల సాంప్రదాయ క్రీడయైన కుంగ్ ఫూను లీ తన సినిమాల్లో ఎక్కువగా ప్రదర్శించేవాడు. బ్రూస్ లీ కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కో అనే నగరంలో నవంబర్ 27, 1940 పుట్టి, హాంకాంగ్ లో పెరిగాడు. ఇతని అసలు పేరు లీ జున్ ఫాన్. లీ జన్మించిన సంవత్సరం చైనీస్ క్యాలెండర్ ప్రకారం డ్రాగన్ సంవత్సరం. బ్రూస్ లీ 1973 వ సంవత్సరంలో ఎంటర్ ది డ్రాగన్ చిత్రంలో నటించాడు. కానీ, అతడు ఈ చిత్రం విడుదలకు ముందే చనిపోయాడు. బ్రూస్ లీ పేడ్ ఫైటింగ్ టెక్నిక్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బ్రూస్ లీ. 32 ఏళ్లకే చనిపోయిన ఈ మార్షల్ ఆర్టిస్ట్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు.బ్రూస్ లీ ప్రైవేట్‌గా కుంగ్ ఫూ పాఠాలు చెప్పటానికి గంటకు 275 డాలర్లు వసూలు చేసేవాడు. ఫైటింగ్‌లో బ్రూస్ లీ చెయ్యి కనురెప్పపాటు కంటే వేగంగా కదులుతుంది. ఈ వేగాన్ని నిరూపించటం కోసం బ్రూస్ లీ ఓ టెక్నిక్ ప్రదర్శించేవాడు. ఓ వ్యక్తి తన చేతిలో నాణాన్ని ఉంచుకుని అరచేతిని మూసేలోగా బ్రూస్ లీ ఆ నాణాన్ని దొరకపుచ్చుకునేవాడు.ఒక అంగుళం దూరం నుంచే పవర్‌ఫుల్ పంచ్ ఇవ్వటంలో బ్రూస్ లీ నేర్పరి. 1973 జులై 20 న ఎంటర్ ది డ్రాగన్ సినిమాకు గోల్డెన్ హార్వెస్ట్ అనే స్టూడియోలో డబ్బింగ్ జరుగుతుండగా లీ ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. మెదడు విపరీతంగా ఉబ్బిపోవడం దీనికి కారణం. వెంటనే లీని హాంకాంగ్ బాప్టిస్ట్ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికీ బ్రూస్ లీ కోమాలోకి వెళ్ళిపోయారు. ఒక గంటలోనే చనిపోయాడు.

# అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎస్సైకి మెమో జారీ

## పోలీసు శాఖ తీరు పై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ శ్రీకాంత్, కంచన్బాగ్ ఎస్ఐ ఎస్. కృష్ణకాంత్కు మెమో జారీ చేశారు. విధి నిర్వహణ సమయంలో అయ్యప్ప మాల ధరించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ అదనపు డీసీపీ శ్రీకాంత్ మెమో జారీ చేశారు.అయ్యప్ప మాల వేసుకుంటే సెలవులు తీసుకోవాలని తెలుపుతూ మేమో ఇచ్చారు. ఈ ఘటన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. హిందూ సంఘాలు, బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ?మతాచరణకు సంబంధించిన అంశాల్లో పోలీసు శాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర పండుగలు, ఇతర మతాల సందర్భాల్లో పోలీసులు వ్యవహరించే తీరు, అదే సమయంలో ఈ చర్య తీసుకోవడం ప్రజల్లో ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పారదర్శక వివరణ ఇవ్వాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఇతర మతాల పండుగలకు గిఫ్టులు ఇస్తూ, మరో మతం వారికి ఉపవాసాలు భోజనాలు పెడుతున్న పోలీసుల తీరు ఇలా అంటూ ప్రశ్నించారు

# నేడు భారత మాజీ ప్రధాని వీపీ సింగ్ వర్ధంతి



విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ భారతదేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అతను డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులో విద్యాభ్యాసం చేసాడు. అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. అతను 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా ఎన్నుకోబడ్డాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినపుడు, ఇందిరా గాంధీ అతనిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది. ముఖ్యమంత్రిగా (1980?82) అతను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నైఋతి ప్రాంత జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా తీవ్రమైన సమస్య అయిన బందిపోటు దొంగతనాలను తగ్గించే కార్యక్రమాలు చేసాడు. సమస్యను అదుపుచేసే క్రమంలో వ్యక్తిగత వైఫల్యం పొందినందుకు గాను రాజీనామా చేసినపుడు, అతను జాతీయ స్థాయిలో మంచి పేరు పొందాడు. 1983 లో ఈ ప్రాంతంలో అత్యంత భయానకమైన బందిపోటు దొంగలు లొంగిపోవటాన్ని అతను వ్యక్తిగతంగా పర్యవేక్షించినపుడు కూడా జాతీయ ప్రచారాన్ని పొందాడు. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్ అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అతను అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. నేషనల్ ఫ్రంట్ వారి మిత్ర పక్షాలతో కలసి కనీస మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది.పార్లమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమావేశంలో సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేవీలాల్ ను ప్రతిపాదించాడు. రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలని కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు భావించినప్పటికీ అతను దేవీలాల్ ను ప్రతిపాదించాడు. చౌధరి దేవీలాల్ హర్యానా లోని జాట్ వర్గానికి చెందిన నాయకుడు. అతను ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చాడు. కానీ ప్రభుత్వానికి "ఎల్డర్ అంకుల్" గా ఉండటానికి మొగ్గు చూపాడు. అపుడు వి.పి.సింగ్ ప్రధానమంత్రి అయ్యాడు. వి.పి.సింగ్ 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాడు. వి.పి. సింగ్ 1989 డిసెంబరు 2 నుండి 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసాడు. ఇంతలో, భారతీయ జనతా పార్టీ తన అజెండా ముందుకు తెచ్చింది. వాస్తవానికి బాబ్రీ మసీదు ఉన్న స్థానం శ్రీరామజన్మస్థానం అంటూ 1982లోనే విశ్వహిందూ పరిషత్ రామజన్మభూమి ఉద్యమాన్ని చేపట్టింది. 1989లో జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో దీనిపై ఒక తీర్మానం చేసి ఆమోదించారు. 1989లో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. 1990లో ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ ప్రమోద్ మహాజన్ తో కలసి రథయాత్ర చేయాలని నిర్ణయించాడు. 10,000 కిలోమీటర్ల రథయాత్ర చేసి అక్టోబర్ 30న అయోధ్య చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్న రథయాత్ర అయోధ్యకు చేరక ముందే సమస్తిపూర్ వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అద్వానీ అరెస్టుకు సింగ్ ఆదేశించాడు. అద్వానీ రథయాత్ర ఆగిపోయింది. కరసేవను అద్వానీ వాయిదా వేసుకున్నాడు. దీని ఫలితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో లోక్‌సభలో సింగ్ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నాడు. అతను ఉన్నతమైన నైతిక విలువలతో దేశ లౌకికవాదంకోసం నిలబడ్డానని, తన బలంతో బాబ్రీ మసీదును కాపాడగలిగానని, ఇది ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందని తెలిపాడు. అతను 142?346 ఓట్లతో అవిశ్వాసంలో ఓడిపోయే ముందు "మీరు ఎటువంటి భారతదేశాన్ని కోరుకుంటున్నారు?" అని విపక్షాలను పార్లమెంటులో ప్రశ్నించాడు. నేషనల్ ఫ్రంట్‌లోని కొన్ని పార్టీలు, వామపక్షాలు మాత్రమే అతనిని సమర్థించాయి. సింగ్ 1990 నవంబరు 7 న తన పదవికి రాజీనామా చేసాడు. వి.పి.సింగ్ ఎముకల మజ్జ క్యాన్సర్, మూత్రపిండాల వైఫల్యంతో బాధపడి 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసుపత్రిలో మరణించాడు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.అతని కుమారుడు అజేయ సింగ్ అంత్యక్రియలను నిర్వహించాడు.

# రాష్ట్రంలోని పత్తి రైతులకు పూర్తి భరోసా

**సీసీఐ నిబంధనల సడలింపులపై కేంద్రంతో చర్చలు వేగవంతం**

**పేరేచెర్ల, సత్తెనపల్లి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



గుంటూరు ఒ పల్నాడు జిల్లాలు, నవంబర్ 26 రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలు, ఒ1 నుండి ఒ4 గ్రేడింగ్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పత్తి రైతులకు పలు కష్టాలు వర్షాలు, దిగుబడి తగ్గడం, సీసీఐ కఠిన నిబంధనలు రూపంలో వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సీసీఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న ఒ1, ఒ2, ఒ3, ఒ4 గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది? దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైంది కాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునసమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు, డిసెంబర్ 1 నుండి అదనపు కొనుగోలు కేంద్రాలు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్టైల్ మంత్రి, సీసీఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి కొనుగోలు నిబంధనల సడలింపులు చేయాలని కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సీసీఐ ఎండీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సీసీఐ ఎండీ నుంచి డిసెంబర్ 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదనంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12% నుండి 18% వరకు తేమ ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందనే పూర్తి హామీ ఇచ్చారు. పత్తి విక్రయం కోసం ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నారు. రైతులు కూడా నాణ్యమైన పంటలు పండించాలి, డిమాండ్ ఉన్న పంటల వైపు ముందుగా ప్రణాళికతో వెళ్లాలి అని సూచించారు.

# రైతన్న మీకోసం లో పాల్గొన్నటిడిపి శ్రేణులు



మైలవరం ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లోని దేవుని చిరునందుగల రైతులతో కలిసి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాల గురించి వివరిస్తూ, రైతులకు ఈ ప్రభుత్వం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత రైతులు పాల్గొన్నారు...

## కాళీమాత విగ్రహాన్ని మేరీమాతగా మార్చిన పూజారి..

### ముంబైలో కలకలం

### ముంబై కాళీ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం

### మేరీమాత రూపంలోకి విగ్రహాన్ని మార్చిన ఆలయ పూజారి

### కలలో దేవతే చెప్పిందని పూజారి వింత వాదన

### పూజారిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు



ముంబై శివారు చెంబూర్‌లోని ఒక కాళీమాత ఆలయంలో విగ్రహాన్ని మేరీమాత రూపంలోకి మార్చడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ఆలయ పూజారిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. భక్తుల ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.చెంబూర్‌లోని అనిక్ విలేజ్‌లో ఉన్న హిందూ శ్మశానవాటికలోని కాళీ ఆలయంలో శనివారం ఈ ఘటన జరిగింది. కాళీమాత నల్లటి విగ్రహానికి తెలుపు రంగు పూసి, బంగారు వస్త్రాలు, సిలువతో కూడిన కిరీటాన్ని అలంకరించారు. అమ్మవారి చేతిలో శిశువు ఏసును పోలిన బొమ్మను ఉంచారు. గర్భగుడి నేపథ్యాన్ని కూడా ఎర్రటి వస్త్రం, పెద్ద సిలువతో మార్చేశారు. ఇది చూసి భక్తులుగ్రాభ్రాంతికి గురయ్యారు.దీనిపై పూజారిని ప్రశ్నించగా, కలలో కాళీమాత కనిపించి తనను మేరీమాత రూపంలో అలంకరించమని చెప్పిందని సమాధానమిచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఎలాంటి పుకార్లు వ్యాపించకుండా, ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు పోలీసుల సమక్షంలోనే విగ్రహాన్ని తిరిగి పూర్వస్థితికి మార్చారు.పూజారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి లభించింది. మతపరమైన మనోభావాలను దెబ్బతీసినందుకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 299 కింద కేసు నమోదు చేశారు. ఈ చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? ఇతరుల ప్రమేయం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనను విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

# ఎస్ వి యు క్వార్టర్స్ లో చిరుత హల్చల్




తిరుపతి ఎస్ వి యు క్వార్టర్స్ లో చిరుత హల్చల్ చేసింది. చిరుత దాడితో హడలిపోయిన కోళ్ల గందరగోళానికి గురై అరుపు లతో శబ్దాలు చేసాయి. దాంతో అప్రమత్తమయిన స్థానికులు చిరుతను గమనించారు. చిరుత కోళ్ల గూడు పై దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డ్ అయ్యాయి. ఘటనతో అక్కడి ప్రజలు భయాందోళనలో పడ్డారు.

# మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్పై దాడి చేసిన పోకిరీలు

హైదరాబాద్ మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్పై ఇద్దరు మందుబాబులు దాడి చేసారు. నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మా పెద్దనాన్న అంటూ ఆర్టీసీ సిబ్బందిపై దాడికి దిగారు. హైదరాబాద్ నుండి మహబూబాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో, వరంగల్ వద్ద ఇద్దరు మందు బాబులు బస్సు ఎక్కారు. నర్సంపేట వద్ద దిగాల్సి ఉండగా, దిగకపోవడంతో బస్సు ఆపి మద్యం మత్తులో నిద్రిస్తున్న వారిని కండక్టర్ లేపాడు. దీంతో నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మా పెద్దనాన్న, మమ్మల్నే లేపుతావా అంటూ ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు.

## జాతీయ పోటీలకు ఎంపికైనా పెద్దపెల్లి కరాటే క్రీడకారులు

## రాష్ట్ర స్దాయిలో ముగ్గురికి బంగారు పథకాలు



రామగుండం :తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ గెమ్స్ ఆఫ్ ఫెడరల్ రాష్ట్ర స్దాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా కరాటే క్రీడకారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అండర్ 14 విభాగంలో 23,24 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్దాయి సెలెక్షన్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఎం.ముక్తి శ్రీ, సునీహ సుల్తానా, పవన్ కుమార్ బంగారు పథకాలు సాధించారు. - 26 హేమలత మహాజీ,- 20 బాలుర విభాగంలో బి శ్రీమన్ కాంస్య పతకం సాధించారు. డిసెంబర్ 14 నుండి 19 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో స్కూల్ గెమ్స్ ఫెడరేషన్ ఇండియా జాతీయ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైయ్యారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా క్రీడాకారులను జపాన్ షటోరియో కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తగరపు శంకర్, రాష్ట్ర కార్యదర్శి, ఏం రమేష్, కోశాధికారి, శ్రీనివాస్ యాదవ్ , జపాన్ సిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు రాజ్ కుమార్ ,స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే నరేంద్ర సోనీ , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, బి పరమేష్, శ్రావణ్ కుమార్ పటేల్, రోహిత్ కుమార్, నిదేశ్ కుమార్, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, మరియు తల్లిదండ్రులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### -స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ రీజియన్ అధ్యక్షులు రాపల్లి రాజయ్య

### -జేబుకు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించిన ఆర్టీసీ కార్మికులు



మంథని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ ను రద్దు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ రీజియన్ అధ్యక్షులు రాపల్లి రాజయ్య డిమాండ్ చేశారు.బుధవారం ఉదయం మంథని బస్సు డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు జేబుకు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూనే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ రీజియన్ అధ్యక్షులు రాపల్లి రాజయ్య మాట్లాడుతూ విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకే ఇవ్వాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి - 2025 ను రద్దు చేయాలని అన్నారు. టీజీఎస్ ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు, సిసిఎస్ ఎన్నికలు జరపాలన్నారు.రిటైర్ అయిన వారికి రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, 2021, 2025 వేతన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి కార్మికులు జగదీష్, వేణుగోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి.

# హెచ్ఆర్ విభాగ అధిపతి బి జయ్ కుమార్ సిగ్గర్.



గోదావరిఖని: గోదావరిఖనిలోని శాతవాహన యూనివర్సిటీలో ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం నీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కి చెందిన హెచ్ఆర్ విభాగాధిపతి బిజయ్ కుమార్ సిగ్దర్ మాట్లాడుతూ వ్యాపార ప్రపంచంలో మేనేజ్మెంట్ విద్యార్థులకు ఫైనాన్స్ మార్కెటింగ్ హెచ్ఆర్ విభాగాలలో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను అవకాశాలను వివరించారు అదేవిధంగా ఎన్టిపిసి రామగుండం చెందిన ఏజీఎం రావత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణను పెంపొందించుకోవాలని ఉద్యోగిత లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ నిర్వహిస్తున్నామని కళాశాలలో ఎంబీఏ పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులు కార్పొరేట్ రంగంలో వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని మరియు పీజీ కళాశాలలో అత్యుత్తమ బోధన కోసం అయినటువంటి అవస్థాపన సౌకర్యాలు కల్పిస్తున్నామని విద్యార్థుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్ డాక్టర్ రవి డాక్టర్ అంబిక డాక్టర్ రఘుపతి రమ్య డాక్టర్ సుధా అనిల్ కుమార్ రవీందర్ శ్యాంప్రసాద్ జ్యోతి మరియు ఎంబీఏ ఎం కామ్ ఎంసీఏ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు




## మంథనిలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

### -అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంబమయ్యాయి. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో,ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. షష్టి తిథి నుండి పౌర్ణమితి వరకు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హోమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. దూర్వాస మహర్షి అంబరీసున కు ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారంలో స్వీకరించారు.
వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతారము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడి లో శ్రీ సాయినాథునిగా అవతరించి జనులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారు.

రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమములో పాల్గొంటారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా నవరాత్రుల చివరి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తారు. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

# అందరి ఆరాధ్య దైవం బాబాసాహెబ్ అంబేద్కర్.

కమాన్ పూర్ అందరికీ ఆరాధ్య దైవం బాబాసాహెబ్ అంబేద్కర్ అని జూలపల్లి మాజీ సర్పంచ్ గొల్లపల్లి శంకర్ గౌడ్, బాబా సాహెబ్ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఇరుగు రాళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్ లో భారత రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగం పూర్తయి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్ల నేడు ప్రతి ఒక్కరికి హక్కులు కలుగుతున్నాయని అలాగే రిజర్వేషన్లు భారత రాజ్యాంగం వల్లనే కలుగుతున్నాయని అన్నారు. ఆయా మహానుభావుని రాజ్యాంగం వల్లనే ఎంపీలు ఎమ్మెల్యేలు తమ తమ రిజర్వేషన్లు పొందుతున్నారని పేర్కొన్నారు. ఆ మహానుభావుని అడుగుజాడల్లో నడిచే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు కుక్క చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ శివశంకర్, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, ఐఎన్టియుసి నాయకులు గునిగంటి వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు కల్లేపల్లి నర్సింగం, వివిధ పార్టీల నాయకులు రెబల్ రాజ్ కుమార్, బొమ్మగాని అనిల్ గౌడ్, ఆడెపు రమేష్, ఇరుగు రాళ్ల భాగ్యలక్ష్మి, తిరుపతి మధునయ్య, పోశం, ఓదెలు, సుధాకర్, రాయ మల్లు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# కూలితే కేసీఆర్ పేరు, మంచిగా ఉంటే ఇందిరమ్మ పేరు.

**ఆర్ అండ్ బి డి ఈ మీడియా పరంగా పూర్తిస్థాయిలో పని కాలేదని వివరణ ఇచ్చిన పట్టించుకోని ప్రజా ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే, పేదలకు నిర్మించే ఇందిరమ్మ ఇల్లు పునాది నుండి మొదలు పెట్టండి.**

**కెసిఆర్ హయాంలో అభివృద్ధి అయిన వాటికే రంగులు వేసి, ప్రచారం చేసుకుంటున్నారు.**

**వేములవాడ రాజన్న క్షేత్రంలో అభివృద్ధి పేరిట, నిర్వాసితులు నష్టపోతున్నారు.**

**కెసిఆర్ ప్రభుత్వంలో నిర్వాసితులకు న్యాయం జరిగింది.**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్పష్టత లేని అభివృద్ధి.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** భారత రాష్ట్ర సమితి కేసీఆర్ సారాధ్యంలో గత పది సంవత్సరాల పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో మాత్రం కూల్చడం, ఎగబెట్టడం, కుంగడం ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ఇవన్నీ జరుగుతున్నాయని వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ మాజీ సెస్ డైరెక్టర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్ తదితరులు మాట్లాడుతూ కేసీఆర్ ఆయాయంలో జరిగిన అభివృద్ధికి రంగులు వేసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో పేదల కోసం గత ప్రభుత్వంలో బస్సు డిపో వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని సేకరించి దాదాపు 144 మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రణాళిక సిద్ధం చేసి పునాది నుండి స్లాబు వరకు నిర్మించిన తరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, నేడు అట్టి ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టి పేదలకు ఇస్తామని కేవలం వాళ్లకు నచ్చిన వాళ్లకే 144 మంది లిస్టులో పేరు చూపించి, స్థలాలు లేని దాదాపు 1500 మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించార అని అన్నారు. అర్హత గల నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు.

మంగళవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అధికారులతో కలిసి పేదలకు ఇచ్చే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లారు. కానీ అక్కడ అధికారుల వైఫల్యము, సమన్వయ లోపం తెలియదు కానీ ఒకేసారి చాలామంది ఇంకా అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి మరమత్తు పనులు చేయక, రేగడి నేల కావడంతో పూర్తికాని ఫ్లోరింగ్ మీద నిలబడడంతో కూలిపోయింది. దీనిపై ఆర్ అండ్ బి డి ఈ శాంతయ్య మంగళవారం రోజున వివరణ కూడా మీడియాలో ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంట్, కాంక్రీట్ కలుపుకోవడానికి మాత్రమే నామమాత్రంగా వేసామని తెలిపారు. పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని డిఈ స్పష్టంగా చెప్పారు. కూలితే కేసీఆర్ పేరు, లేదంటే కాలేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు అలవాటైపోయిందన్నారు. మీకు ధైర్యం ఉంటే అధికారులతో విచారణ చేపట్టి నాణ్యత లోపించినట్లయితే పునాది నుండి మొదలుపెట్టి పూర్తి చేసి అర్హులకు ఇందిరమ్మ పేరు పెట్టి ఇండ్లు ఇవ్వండి, మేము కూడా అభివృద్ధిని స్వాగతిస్తాం అని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. మరొకసారి చెబుతున్నాము మళ్లీ కెసిఆర్ పేరు పెట్టి కాలేశ్వరం పేరు పెట్టి ఆరోపణలు చేసినట్లయితే సహించబోమని మీడియా ద్వారా వారు కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాల శ్రీనివాస్, అంజాద్ పాషా, ఉమర్, సత్యనారాయణ రెడ్డి, మంత సందీప్, దమ్మ భాస్కర్, రాకేష్, రఫిక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలక్ట్ పద్ధతిలో ఉంటుంది.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలక్ట్ పద్ధతిలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేములవాడ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణము ఉందని, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారని అని తెలిపారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూచించారు. అభ్యర్థి ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలక్ట్ పద్ధతి ఉంటుందని, ఎంపిక కాబడి ఏకాభిప్రాయం వచ్చిన చోట నామినేషన్ వేయాలని సూచించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పార్టీలో అందరికీ గౌరవం దక్కుతుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు ప్రతి గడపకు చేరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల మద్దతు పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని, ఈ విషయంలో తాను అండగా ఉంటానని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని, గత ఎన్నికలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు బుద్ది చెప్పారని, మనం ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటున్నామని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ లోని కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి సర్పంచ్ ఏకగ్రీవం.

## రుద్రంగి మండలం రూప్ల నాయక్ తండ సర్పంచ్ ఏకగ్రీవం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఎప్పుడు, ఇప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రూప్ల నాయక్ తండ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. తండాలో పోటీ లేకుండానే సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమే కాకుండా, గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రుప్ల నాయక్ తండ గ్రామంలో సుమారు 502 మంది జనాభా ఉంది. ఈ తండాను 8 వార్డులుగా విభజించి అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామానికి చెందిన జవహర్ లాల్ నాయక్ అనే యువకుడు ముందుకు రావడంతో పార్టీలతో సంబంధం లేకుండా తండావాసులు అందరూ జవహర్ లాల్ నాయక్ ను ఏకగ్రీవంగా , తండా పెద్దమనిషిగా అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు, గ్రామ పెద్దలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నికైన గ్రామంగా రూప్ల నాయక్ తండ నిలిచింది. సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన జవహర్ లాల్ నాయక్ ను తండా ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ జవహర్ లాల్ నాయక్ పేర్కొన్నారు.

# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

**మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఐపిఎస్**





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 25 :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా లక్షెట్టిపేట్ పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ ఆధ్వర్యంలో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి విధులు, చేయవలసిన పని, చేయకూడని పనులు , ప్రవర్తన నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా మంచిర్యాల డీసీపీ ముఖ్య అతిథిలుగా హాజరై రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా, చట్టబద్ధంగా జరగేందుకు పోలీస్ అధికారులు,సిబ్బంది అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని డిసీపీ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఎన్నికల వ్యవహారంపై సమగ్ర అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది చేయాల్సిన ముఖ్య విధులు ఎన్నికల కాలంలో ఎన్నికల నియమనిబంధనలను కచ్చితంగా పాటించడం,ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు, సున్నిత,అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంపు, అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు, వస్తువులపై 24%ఇ%7 జాగ్రత్త, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు,మహిళా, వృద్ధుల,దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి, ఫ్లాగ్ మార్చ్లు,ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడం,ప్రజలను, ఓటర్లు ను ప్రలోబాలకు గురిచేసే మద్యం,డబ్బు పంపిణీ,బహుమతుల పంపిణి,చీరలు, వస్తువులు పంపిణి, బెదిరింపులు,దాడులు, గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టడం, అన్ని ప్రభుత్వం శాఖ ల సమన్వయంగా పని చేయడం,అభ్యర్థులు, ప్రతినిధులు,ఫిర్యాదు దారులతో నిష్పాక్షికంగా వ్యవహరించడం, సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.పోలీస్ అధికారులు సిబ్బంది చేయకూడని పనులు ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగా ప్రవర్తించడం, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు,హెచ్చరికలు,సూచనలు చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం, అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా ప్రత్యేక అవకాశం కల్పించడం, ఓటర్లను భయపెట్టడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం,ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం, విధులకు హాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం, లోపభూయిష్టంగా పని చేయడం, విధుల్లో ఉన్న సమయంలో రాజకీయ చర్చలు,వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదు అని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పోలీస్ సిబ్బంది తెలుసుకోవాల్సిన విషయాలు చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించాలి. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు,మైకింగ్, ఫ్లెక్సీలు,సభలు,అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలి.ప్రజా మార్గాల్లో ర్యాలీలకు ట్రాఫిక్ నియంత్రణఅదే సమయంలో ప్రత్యర్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలి. ఆయుధాలు,లైసెన్స్ ఉన్న గన్‌ల కస్టడీకి సంబంధించి నిర్ణీత మార్గదర్శకాలను కఠినంగా పాటించాలి. మద్యం దుకాణాల సమయాల నియంత్రణ, డ్రైడేస్ అమలులో కఠిన పర్యవేక్షణ, పోలింగ్ మరియు కౌంటింగ్ సెంటర్ల వద్ద అనుమతి లేని వ్యక్తులు,వాహనాల ప్రవేశం నిషేధం. ఎగ్జిట్ పోల్, ఓటింగ్ ట్రెండ్‌లపై ఏ రకమైన పబ్లిక్ వ్యాఖ్యలు పోలీస్ సిబ్బంది చేయరాదు. ఎన్నికల ప్రక్రియలో ఏ వర్గానికీ ప్రాధాన్యం ఇవ్వకూడదు చట్టం అందరికీ సమానమే అని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్,లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా కురువెళ్ళ ప్రవీణ్ బాధ్యతలు స్వీకరణ



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఉత్కంఠ భరితంగా జరిగిన అధ్యక్షుడు ఎన్నికల్లో కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ ఘన విజయం సాధించారు బుధవారం మంచి రోజు కాబట్టి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా ఛాంబర్స్ అభివృద్ధి కోసం తోడ్పడుతానని సభ్యులు మన్ననలు పొందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు ఈసీ మెంబర్స్ అభిమానులు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రైతు కంట కన్నీరు.. రేవంత్ సర్కార్‌కు పెనుముప్పు

**అహ నా పెళ్లంట సినిమాను తలపిస్తున్న రేవంత్ పాలన**

**రాజ్యాంగ స్ఫూర్తిని మంటగలిపిన పాలకులు**

**ఖమ్మం రైతు దీక్షలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆగ్రహం**

**కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం విఫలం.**

**కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి**

**ఫ్యూచర్ సిటీ పేరుతో లక్షల కోట్ల దందా**

**బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు**

**రైతు దీక్షలో గోడు వెళ్ళబుచుకున్న రైతులు.**

**కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది**







**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)**రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకుపోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దగ్గర బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అన్నదాతల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని, గతంలో కేసీఆర్ సర్కార్ కూడా రైతులను మోసం చేసే కుప్పకూలిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు

ఆర్థిక గణాంకాల గారడీ.. హామీల అమలులో డొల్లతనం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నెలకు 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని గొప్పలు చెబుతున్న సీఎం, అందులో 14 వేల కోట్లను కేవలం ఉద్యోగుల జీతాలకు, గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీలకే వెచ్చిస్తున్నారని గణాంకాలతో సహా వివరించారు. ఇక మిగిలిన అరకొర 4 వేల కోట్లతో రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా వంటి భారీ పథకాలను ఎలా అమలు చేస్తారని ఆయన సర్కారును సూటిగా ప్రశ్నించారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఆరు గ్యారెంటీలు ఎలా నెరవేరుస్తారని నిలదీశారు. కేవలం మాయమాటలతో కాలం వెళ్లదీస్తూ, హామీల అమలును అటకెక్కించారని, ఇది ముమ్మాటికీ రైతులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సినీ ఫక్కీలో సర్కార్ తీరు కోట పాత్రతో ఎద్దేవా

రాష్ట్ర ప్రభుత్వ పనితీరును వివరిస్తూ బీజేపీ నేతలు అహ నా పెళ్లంట సినిమాలోని కోట శ్రీనివాసరావు పాత్రతో పోల్చి చేసిన వ్యాఖ్యలు సభలో ఆలోచింపజేశాయి. సినిమాలో పిసినారి పాత్రధారి ప్లేటులో అన్నం లేకుండా కేవలం కోడిని చూపించి కడుపు నింపుకోమన్నట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఏమీ చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమ కల్పిస్తోందని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో పథకాలు అందకపోయినా, పేపర్లలో మాత్రం ప్రకటనలు గుప్పిస్తూ సినిమా చూపిస్తున్నారని సెటైర్లు వేశారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టే రోజులు పోయాయని, రైతులు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

కేంద్రం సహకారం రాష్ట్ర సర్కార్ వైఫల్యం

కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి

వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి మంజూరు చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్ల రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లలో పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6,000 నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తూ మోదీ భరోసా ఇస్తుంటే, రేవంత్ సర్కార్ మాత్రం రైతు బంధు (రైతు భరోసా) ఇవ్వకుండా దాటవేస్తోందని విమర్శించారు ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ధాన్యం, పత్తి కొనుగోళ్లలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యంగా మారిందని నేతలు ఆరోపించారు. సీసీఐ కేంద్రాల్లో తేమ శాతం పేరుతో, తాలు పేరుతో మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమేనంటూ మెలికలు పెట్టి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో కొందరికి మాత్రమే లబ్ధి చేకూర్చి 'మామా' అనిపించుకున్నారని, మిగతా మెజారిటీ రైతులను దగా చేశారని, బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు.

రియల్ ఎస్టేట్ దందా

ఫ్యూచర్ సిటీ స్కామ్ ఆరోపణలు

బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు

కాంగ్రెస్ పాలకులు ప్రజా సేవను వదిలేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవతారమెత్తారని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆరోపణ చేశారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో పారిశ్రామికవేత్తలకు విలువైన భూములు కట్టబెడుతూ సుమారు 6 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన భూములను లాక్కుని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు గ్రామాల్లో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని, సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా నాసిరకంగా సాగుతోందని, పక్క జిల్లాలో గోడ కూలితే ఇల్లు మొత్తం కుప్పకూలిన ఘటనలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైనదని, ఇక్కడి నుండే ఉప ముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు కీలక మంత్రులు ఉన్నప్పటికీ, రైతుల బతుకులు మాత్రం మారలేదని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సొంత జిల్లాలో రైతులు కన్నీరు పెడుతుంటే మంత్రులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మార్కెట్ యార్డు సాక్షిగా గతంలో బీఆర్ఎస్ హయాంలో రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర ఉందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తూ రైతులపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే భూ సేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. జిల్లా మంత్రులు తక్షణమే నిద్ర మేల్కొని రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో వారిని అడ్డుకుంటామని హెచ్చరించారు.

రైతు దీక్షలో కోడు వెళ్లవచ్చుకున్న రైతులు

ఈ కార్యక్రమం కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, రైతుల కష్టసుఖాలను పంచుకునే రైతు దీక్ష సాగింది. ముఖ్యంగా వేదికపైకి రైతులైన పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి (రామవరం), బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బారావు, చింతకాని రామారావు, భద్రం , కృష్ణ తదితరులను సాదరంగా ఆహ్వానించి, వారు పడుతున్న బాధలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రేవంత్ రెడ్డి పాలనలో పడుతున్న కష్టాలను దీక్షలో తెలియజేశారు. రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంట నష్టపరిహారం, పత్తి కొనుగోలలో నష్టాలు తైతరాంశాలు స్థానిక నేతలకు వివరించారు. ఈ రైతు దీక్షలో నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ రవి రాథోడ్ పెరుమాళ్ళ విజయ రాజు నరుకుల వెంకటేశ్వర్లు మంద సరస్వతి వీరెల్లి రాజేష్ కందుల శ్రీకృష్ణ ఆర్ వి ఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

## టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు





**ఖమ్మం ప్రతినిధి నవంబర్26 (ప్రజాబలం)** భారత రాజ్యాంగం ఆవిష్కృతమైన రోజునీ పురస్కరించుకొని, ఈ రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీ మీటింగ్ హాల్లో జరిగిన కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం చూపించిన విలువలు, సూత్రాలు, హక్కులు%-%బాధ్యతలు సమానత్వం న్యాయం స్వేచ్ఛ వంటి గొప్ప భావాలను మనం ఎప్పటికప్పుడు కాపాడుతూ వాటిని పాటిస్తూ ముందుకు సాగుదాం అని భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని చెప్పారు టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ మాట్లాడుతూ, రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, ప్రతి భారతీయుడి గౌరవాన్ని కాపాడే శక్తి. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా పూలమాల సమర్పించిన

## ఎల్ఐసి బి నర్సింహులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)** లింగంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి హృదయపూర్వకంగా నమస్సుమాంజలీలు తెలిపారు దేశ ప్రజలందరికీ న్యాయం సమానత్వము సౌభ్రత్వాలను తెలియజేస్తూ రూపొంది చీనా భారత రాజ్యాంగం ఆమోదించిన ఈ ఘనమైన రోజును పురస్కరించుకొని భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల సమర్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పెద్దలు ఎల్ఐసి క్లబ్ నెంబర్ బి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# బి.సి లను ధగా చేసిన కాంగ్రెసు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 26 నవంబర్ 2025**తెలంగాణ రాష్ట్రంలో 12735 గ్రామాలకు గాను 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కల్లబొల్లి మాటలు మాట్లాడి, కనీసం గతం మాదిరి 27 శాతం రిజర్వేషన్ కేటాయించకుండా, కామారెడ్డి బి.సి డిక్లరేషన్ ఇస్తామని చేసిన వాగ్దానాన్ని తుంగలో త్రొక్కి అందుకు విరుద్ధముగా కేవలం 17.08 శాతం బి.సి లకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెసు పార్టీ బీ.సీ లను వాడుకునే చర్యగా బి.సి ల పట్ల చేస్తున్న మోసపూరిత చర్యలో భాగముగా ప్రతిసారి చేసిన మోసం లాగానే ఈసారి కూడా చెయ్యొచ్చు అనుకుంటు కేవలం 2176 గ్రామాలు మాత్రమే కేటాయించడం జరిగినది. పౌరుషం ఉన్న బి.సీలు మీ చేతిలో కీలు బొమ్మలు కారని చెబుతు, బి.సిల్ని మోసం చేసినందుకు గాను జవాబు చెప్పే సమయం వచ్చిందనీ, ఇప్పుడు మీరు పన్నిన కుట్ర ప్రతిఫలంగా బి.సి లందరు ఐక్యతతో కలసి కట్టుగా పనిచేస్తూ రాబోయే ఎన్నికలల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీనీ కొట్టే దెబ్బకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ కావడం పక్క అని, కసితో ఉన్న బి.సిలు అందరూ కాంగ్రెసు పార్టీనీ నామ రూపాలు లేకుండా చేస్తారని మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు ఒక బి.సి బిడ్డగా తెలియ పరచారు.

## యువనేత, సామాజిక సేవకుడు బలుసు మురలీ కృష్ణ జన్మదినోత్సవ వేడుకలు



**ఖమ్మం నవంబర్ 26 (ప్రజాబలం బ్యూరో)** మా అభిమాన నాయకుడు శ్రీ బలుసు మురళి అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని, అన్న పేరుతో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా చేపట్టాము ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో అవసరమైన వారికి ఆహార సాయం అందించాము. అలాగే గాయత్రి రిహాబిలిటేషన్ సెంటర్‌లో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులతో కలిసి కేక్ కట్టింగ్ నిర్వహించి వారికి అవసరమైన వస్తువులను దానం చేసాము.

అదేకాక, ఖమ్మం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న నిరాశ్రయులకు ఆహార పంపిణీ, పేదలకు బ్లాంకెట్లు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను మా అన్న జన్మదినం సందర్భంగా నిర్వహించాము. ఈ అన్ని సేవా కార్యక్రమాల ద్వారా మా అన్న సేవాస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మా లక్ష్యం. ప్రజల సేవ కోసం ఎల్లప్పుడూ ముందుండే మా అన్నకు దేవుడుఆరోగ్యం, సుఖసంతోషాలు, సర్వం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ చైతన్య, కొమ్ము మహేష్, పసునూటి సురేష్, కొనపర్తి గోపి, పోలూరి భరత్ చౌదరి, బొబ్బల సాయికుమార్, కోమటిలి అభినవ్, తుంగల నాని వర్మ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, విధులు మరియు సూత్రాలను కాపాడే దిశగా అధ్యాపకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాలి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, నవంబర్ 26, 2025 జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ICFAI లా స్కూల్, IFHE హైదరాబాద్ లో ప్రత్యేక రాజ్యాంగ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ICFAI లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) రవిశేఖర్ రాజు నేతృత్వంలో నిర్వహించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, విధులు మరియు సూత్రాలను కాపాడే దిశగా అధ్యాపకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

ప్రొఫెసర్ (డా.) రవిశేఖర్ రాజు సభకు రాజ్యాంగ ప్రతిజ్ఞను చదివించడంతో పాటు, రాజ్యాంగ విలువల పరిరక్షణలో న్యాయ విద్యకు ఉన్న ప్రాధాన్యతను, అలాగే బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దడంలో బోధకుల పాత్రను ప్రాముఖ్యతగా వివరించారు.

ఈ కార్యక్రమానికి ICFAI లా స్కూల్ డీన్ డా. ప్రతాప్ రెడ్డి , అలాగే పలువురు సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు హాజరై సక్రియంగా పాల్గొన్నారు. వారి హాజరు సంస్థలో రాజ్యాంగ అవగాహన, ప్రజాస్వామ్య విలువల ప్రోత్సాహానికి సంస్థ కట్టుబడి ఉన్నదన్న విషయాన్ని ప్రతిబింబించింది.

ICFAI లా స్కూల్ విద్యార్థులు, అధ్యాపకుల్లో న్యాయ అవగాహన మరియు పౌర బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నది. రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ ద్వారా ఆ విలువలపై సంస్థ యొక్క అచంచల నిబద్ధత మరోసారి స్పష్టమైంది

## భారత ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగ దినోత్సవం: బాలానగర్ సీఐ నర్సింహా రాజు




**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 26:** భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎమ్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1949, నవంబర్ 26వ తేదీన, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని గర్వంగా తెలిపారు, దీని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షత వహించిన ముసాయిదా కమిటీ, ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిందని ఇందులో 395 ఆర్టికల్స్,22 భాగాలు,12 షెడ్యూల్స్ ఉన్నాయన్నారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించడంతోపాటు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలను నొక్కిచెప్పారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన:

ఇటీవల సైబర్‌నేరాలు అధిక మయ్యాయని, ప్రస్తుతం మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని, వెంటనే పోలీసులను సంప్రదించి సహకరించాలన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణజ్యోతి తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26** : 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్,మ్యాప్ వివరాలు టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయిన వెలుతురు, ర్యాంపు,త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సి సి కెమెరాలు, సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండల కేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం,స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

అదనపు డి జి పి మాట్లాడుతూ...పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని,నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో దండేపల్లి,హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలలోని 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో బెల్లంపల్లి, భీమిని,కన్నేపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలలోని 114 సర్పంచ్,996 వార్డు సభ్యుల స్థానాలకు, 3వ విడతలో భీమారం, చెన్నూర్,జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలోని 102 సర్పంచ్,868 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్,స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు,ఎం సి ఎం సి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణం

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 26** :ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు అయిన న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ల సూచిక బోర్డు మాయం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** : జోగిపేట పట్టణంలోని, ఎమ్మార్వోల సూచిక బోర్డు కనిపించకుండా పోయింది, 2006 వరకు మాత్రమే ఎమ్మార్వోలుగా పనిచేసిన, అధికారుల వివరాలున్న బోర్డు, కార్యాలయంలో ఒక మూలన దర్శనమిస్తుంది, 2006 నుంచి ఇప్పటివరకు 19 ఏళ్లు గడుస్తున్నా, ఎంతమంది ఎమ్మార్వోలు విధులు నిర్వహించారో, ఆ పేర్లు ఏవి,ఆ బోర్డు ఏది, అనే వివరాలు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని, కార్యాలయానికి వచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు...

## అభివృద్ధి చెందాలంటే నూతనంగా ఆలోచించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26** : ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులు,పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సైన్స్ రంగం రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని, విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం అంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్ లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు మద్దతు

## జనరల్ స్థానాల్లో పోటీ బీసీలకు సహకారం

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)** ఖమ్మం పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థులకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని...ఇప్పుడు 17 శాతానికి పరిమితం చేశారన్నారు. దీనిని 42 శాతానికి పెంచాలన్నారు...ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్తవానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ఒక్క పంచాయతీ నీ బీసీ లకు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టుకు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. తమ పోరాటం రాజకీయ పార్టీలపై కాదని, కమ్మ, రెడ్లు, వెలమ సామాజిక వర్గాలపై ఉంటుందని అన్నారు. యువతకు, ఆశావహులకు స్వాగతం పలుకుతున్నామని, తమ పార్టీలో చేరాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మడి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయకులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ దండేపల్లి,లక్షెట్టిపేట మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25 :** క్షెట్టిపేట మండలంలోని ఎస్ పి ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద దండేపల్లి,లక్షెట్టిపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు గారులి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ... రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, ఎన్నికల్లో వ్యూహాలను దిశా నిర్దేశం చేసి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందిఅని,ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య , మాజీ ప్రజాప్రతినిధులు, మండలనాయకులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ లో బాధ్యతలు స్వీకరించిన ప్రధాన కార్యదర్శి గా జీ వై నరేష్ కోశాధికారిగా తల్లాడ రమేష్






**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 26 ప్రజాబలం** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉత్కంఠ భరితంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎలక్షన్ లో ప్రధాన కార్యదర్శిగా జీ వై నరేష్ (సోమ నరసింహారావు) కోశాధికారిగా తల్లాడ రమేష్ భారీ మెజారిటీతో గెలుపొందారు బుధవారం మంచి రోజు కారణంగా ప్రధాన కార్యదర్శిగా జీ వై నరేష్ మరియు కోశాధికారిగా తల్లాడ రమేష్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని చాంబర్ అభివృద్ధి కోసం తోడ్పడుతానని సభ్యుల మన్ననలు పొందుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్లు నాయకులు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచెయ్య

## బీసీ లకు అన్యాయం జరిగితే సహించేది లేదు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారవు



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ లో రానున్న స్థాన క సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్ట గా ఉందని దుయ్యబట్టరు . తెలంగాణా లో 50శాతం కి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17 శాతం రిజర్వేషన్ కేటాయించి ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అసలుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపోవడం , రాష్ట్రం లోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో బీసీ లు మీకు తగిన బుద్ధి చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులుగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిన వల్లాల నవీన్‌యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఎన్ఎస్‌కె రాజు ,జీ.లక్ష్మీ నారాయణ అనంతరం చిన్న శ్రీశైలం యాదవ్‌ని సన్మానించిన ఎన్ఎస్‌కె రాజు ,జీ.లక్ష్మీ నారాయణ

## వేములవాడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

### ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం.

### ప్రముఖ కాలమిస్ట్ సంపతి రమేష్.

### గడపగడపకు రాజ్యాంగాన్ని చేర్చడమే లక్ష్యంగా భారత రాజ్యాంగ పుస్తక పంపిణి, జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత మరియు కాలమిస్టు సంపత్తి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే ప్రకరణలు, నిబంధనల సమహారం మాత్రమే కాదు, ఇది నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారు. భారత ప్రజల సంపూర్ణ ఆమోదం పొందడం, పౌరుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడడం వల్ల ఇప్పటికి గొప్పగా వర్ధిల్లుతుంది. కోట్లాది ప్రజలకు విముక్తి కల్పించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలి. అణగారిన వర్గాల ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం. సమానత్వాన్ని అర్థం చేసుకోవాలంటే బాల్య దశ నుంచే రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి విద్యార్థి కూడా రాజ్యాంగ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పుస్తకాలను ఉచితంగా బహుకరిస్తున్న బహుజనసేన సంస్థను అభినందించారు. బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి గడపకు రాజ్యాంగం చేర్చాలని లక్ష్యంగా గత రెండు సంవత్సరాల నుండి రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దేశ ప్రజలందరూ రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్ గా 284 మంది కమిటీ సభ్యులతో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నే దూరి శ్రీకాంత్, ఆల్వాల రాము, నే దూరి రాజు, ఎస్ కే ఫైజన్, ఎస్.కె అబ్దుల్, విక్రమ్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆటో మీటర్ చార్జీలు పెంచాలి

సికింద్రాబాద్ మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలని తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. తిరుమలగిరిలోని ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ మాట్లాడుతూ 11ఏళ్లలో బస్ చార్జీలు 6సార్లు, ప్రభుత్వ ఉద్యోగుల వేత్తనాలు 3సార్లు పేరిగాయని ఎమ్మెల్యేల జీతాలు ఒకేసారి మూడు వందల శాతం పెంచుకోవడం జరిగిందని తెలిపారు. కానీ ఆటో మీటర్ చార్జీలు ఈ 11ఏళ్లలో ఒక్క సారి కూడా పెరగలేదని పేర్కొన్నారు. వివిధ రూపాల్లో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన పెంచలేదని అన్నారు. ఇటీవల మానవ హక్కుల కమిషన్ లో పిర్యాదు చేయగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ప్రకారం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని తీర్పునిచ్చింది వెల్లడించారు. ఐతే దీనిని ఎన్నికల కోడ్ నేపథ్యంలో జనవరి లోనే అమలు చేసే అవకాశం ఉంటుందని, అనవసరంగా కొన్ని రాజకీయ ప్రేరేపిత సంఘాలు వాళ్లు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డు మీదకు తీసుకు వస్తారు. ధర్నాలు చేయిస్తారు, లాఠీ చార్జి చేయిస్తారు అనవసరంగా ఆటో డ్రైవర్లు నష్టపోతారని వెల్లడించారు. కాబట్టి వారి మాటలు విని మోస పోవద్దని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేసారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com